
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 53 | ది.1-5-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు

- మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం
- బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లల్లో 1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతాం
- 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి
- ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన
- తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోను చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్



**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో విడుదలైంది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లతో పాటు బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోను చంద్రబాబు, పవన్, సిద్ధార్థ్?నాథ్? సింగ్ విడుదల చేశారు. మూడు పార్టీలకు వచ్చిన వినతులతో మేనిఫెస్టో రూపొందించామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. ఏపీ భవిష్యత్తు కత్తి మొన మీద వేలాడుతోందని, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అశాంతి, అరాచకమే ఉందని నేతలు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నాయకుడు జగన్? పేదలకు 10 రూపాయలు ఇచ్చి, 100 రూపాయలు కొట్టేశారని దుయ్యబట్టారు. పోలవరం, నదుల అనుసంధానాన్ని గోదాట్లో ముంచారని మండిపడ్డారు. అన్నక్యాంటీన్లు సహా వివిధ సంక్షేమ పథకాలను రద్దు చేశారని తెలిపారు. సగటున ప్రతి కుటుంబంపై 8 లక్షల మేర అప్పు ఉందని, అన్ని వర్గాలను జగన్? నాశనం చేశారన్నారు. విధ్వంస పాలన సాగనంపాలని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ఇంత మంచి మనసున్న వాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు: మైదుకూరులో సీఎం జగన్

- అవినాశ్ రెడ్డిపై సీఎం జగన్ పొగడ్తలు
- యువకుడు, ఉత్సాహవంతుడు అంటూ కితాబు
- మీ చల్లని దీవెనలు నా తమ్ముడిపై ఉంచాలంటూ ప్రజలకు పిలుపు

**మైదుకూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సీఎం జగన్ ఇవాళ కడప జిల్లా మైదుకూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన కడప ఎంపీ అభ్యర్థి అవినాశ్ రెడ్డి గురించి మాట్లాడారు. పక్కనే ఉన్న అవినాశ్ రెడ్డిని చూపిస్తూ... ఎడమవైపున నా తమ్ముడు అవినాశ్ ఉన్నాడు... యువకుడు, ఉత్సాహవంతుడు, మంచి చేసే మనసుంది... ఇంత మంచి మనసున్నవాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు అని కొనియాడారు. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు నా తమ్ముడిపై ఉంచాల్సిందిగా కోరుతున్నాను అంటూ విజ్ఞప్తి చేశారు. "ఈ జిల్లాలో మీ ప్రేమ, ఆప్యాయత, అభిమానాల వల్లే మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నాడు... ఈ రాష్ట్రాన్ని మార్చేస్తున్నాడు... మీ ప్రేమాభిమానాలు, దీవెనలే నన్ను అడుగడుగునా కాపాడుతున్నాయి" అని సీఎం జగన్ వివరించారు.



# హజ్ యాత్రకు సర్వం సిద్ధం చేయాలి

- మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్




**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** హజ్ యాత్ర ను విజయవంతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఆదేశించారు. హజ్ 2024 యాత్ర సఫలం చేయడంలో భాగంగా ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో మొదటి సన్నద్ధత సమావేశం విజయ–ంవాడలోని వించ్ పేటలోని సాజాహిర్ ముషాఫిర్ ఖానా లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు ఈ ఏడాది కోటా 2902 మందికి గాను ఇప్పటి వరకు 2580 మంది నమోదు చేసుకున్నారన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 728 మంది, హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1118 మంది, బెంగుళూరు ఎంబార్కేషన్ పాయింట్ నుండి 725 మంది, చెన్నై ఎంబార్కేషన్ పాయింట్ నుండి 9 మంది హజ్ యాత్రకు బయలుదేరనున్నారని వివరించారు. హజ్ యాత్రికులు ఆయా ఎంబార్కేషన్ పాయింట్ల నుండి మే 26 నుండి జూన్ 9 మధ్య బయలుదేరుతారని, సుమారు 38 నుండి 42 రోజుల యాత్ర ముగించుకుని జూలై 1 నుండి 21 లోపు తిరిగి విజయవాడకు చేరుకుంటారని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుండి యాత్రికుల ప్రయాణానికి స్పైస్ జెట్ తన సేవలు అందించటానికి ముందుకు వచ్చినట్లు వివరించారు. హజ్ యాత్రికుల సౌకర్యం కొరకు గన్నవరం ఎయిర్ పోర్ట్ సమీపంలోని మదరసాలో వసతి ఏర్పాటు చేయనున్నామని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ తెలిపారు. మదర్సా వద్ద టెంట్లు, ఎయిర్ కూలర్లు సిద్ధం చేయాలని, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని, అంతరాయం లేకుండ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని హర్షవర్ధన్ ఆదేశించారు. అలాగే భద్రత చర్యల్లో భాగంగా మహిళా పోలీసులను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు.


కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..
2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835
2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917
1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443
1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411
బి.బాలాజీ
M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి
M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన
B.Sc., computer
ప్రిన్సిపాల్
బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051


# ఎమ్మెల్యే వసంత కేసు నమోదు

- మరో 10 మందిపై కేసు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే, బీజేపీ, జనసేన బలపర్చిన టీడీపీ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పై ఇబ్రహీంపట్నం పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని కొటికలపూడి గ్రామంలో సోమవారం రాత్రి వసంత నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో టీడీపీ కార్యకర్తలు బాణసంచా, షార్ట్స్ కాల్చారు. ఆర్ సీఎం చర్చి కూడలి వద్ద కూర్చొని ఉన్న రెంటపల్లి జోజప్ప, బండి రాఘవపై నిప్పు రవ్వలు పడ్డాయి. దీనిపై టీడీపీ కార్యకర్తలను వారించడానికి ప్రయత్నించగా ప్రచారానికి వచ్చిన టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన కార్యకర్తలను ప్రోత్సహించగా ఉద్రిక్త పరిస్థితి నెలకొందని, పోలీసులు ఇరువర్గాలను అడ్డుకున్నట్లు బాధితుడు జోజప్ప ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనలో కూటమి అభ్యర్థి వసంతతో పాటు నాయుడు సాంబయ్య, జొన్నలగడ్డ కృష్ణ, రెంటపల్లి నాగరాజు, రెంటపల్లి గోపి, అర్జా బాలాజీ, కొమ్మూరి సత్యనారాయణ, నంబూరి నాగమల్లేశ్వరరావు మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఎం.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**
**(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **UPPALA RAMESH @ RAMU S/o RAM PRASAD D.No.3-24, KUDURU VILLAGE, PEDANA MANDAL, KRISHNA DT.**

Name of Political party : **YSR CONGRESS PARTY**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF STATE OF ANDHRA PRADESH**

*Name of Constituency : **74 PEDANA**

**I, UPPALA RAMESH** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief Description of offence(s) | Name of Court & Date(s) of orders | Description of Offence(s) & Punishment imposed |
| a). | | FIR No. with name and address of police station Concerned. | FIR No.171 of 2018 Pedana P.S. | Not Applicable | Not Applicable |
| b). | | Case No. With Name of the Court | CC No.1306 of 2020 Judicial First Class Magistrate, Special Mobile Court, Machilipatnam, summons not yet served in the case. | Not Applicable | Not Applicable |
| c) | | Section(s) of concerned Acts/ Codes involved(give No. of the section.e.g section of IPC, etc) | Sec.341, 143, 506, R/w 149 of IPC | Not Applicable | Not Applicable |
| d) | | Brief description of offence | Unlawful Assembly for wrongful restreaint and Criminal intimidation with common intention with 21 others | Not Applicable | Not Applicable |
| e) | | whether charges have been framed (mention YES or No) | No | No | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note:** (1) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12.

**Sd/- UPPALA RAMESH**
**YSR CONGRESS PARTY**
**74 PEDANA**

## పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులు శ్రీమతి శైలజ దేవి, శ్రీమతి రజనీలకు

# బీబీఏ ఆధ్వర్యంలో ఘన సన్మానం






**విజయవాడ, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విజయవాడలో మహిళా కోర్టు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఐ. శైలజ దేవి, ఫోక్సో కోర్టు జడ్జిగా పనిచేస్తున్న డా. శ్రీమతి ఎస్. రజనీలు పదవీ విరమణ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీ ఎ. సత్యానంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సత్యానంద్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులు ఇరువురు తన బ్యాచ్ వారు కావడం చాలా బాధాకరం అన్నారు. వారు పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని, వారికి ఆ కనకదుర్గమ్మ ఆశిస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. బార్ అధ్యక్షులు కె. చంద్రమౌళి మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు ఇరువురు తమ కోర్టులలో కేసులను న్యాయవాదులతో కలిసి త్వరితగతిన పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేశారన్నారు. వీరు పదవీ విరమణ కావడం చాలా బాధాకరమన్నారు. బార్ మాజీ ప్రెసిడెంట్ సీహెచ్. మన్మధరావు మాట్లాడుతూ న్యాయమూర్తులు వారు బెంచ్ మీద ఉన్నప్పుడు కేసులలో బెయిల్స్, తీర్పుల విషయంలో వాదనలు వినేటప్పుడు న్యాయవాదులకు మంచి సూచనలు, సలహాలు ఇవ్వడమే కాకుండా కొన్ని కొన్ని విషయాలలో న్యాయవాదులను ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు. అలా చేయడం వారికి మాపై ఉండే కోపం కాదని, బెంచ్ మీద ఉన్నప్పుడు వారు న్యాయమూర్తులుగా కేసుకు సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా తెలుసుకునేందుకే అలా వ్యవహరిస్తారని ఆయన చెప్పారు. పదవీ విరమణ తరువాత వారు హైకోర్టులలో గాని, ఇతర ఉన్నత పదవులలో ప్రాక్టీస్ కొనసాగిస్తారని ఆశిస్తున్నామన్నారు. న్యాయమూర్తులు తమ కోర్టులలో కేసులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచుకోరని, కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బార్ సెక్రటరీ శివరామ ప్రసాద్, బార్ మాజీ ప్రెసిడెంట్ విజయ రాజు, సోముకృష్ణమూర్తి, బార్ మాజీ కార్యదర్శులు శ్రీనివాస్, రామకృష్ణ, డేవిడ్, పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులు శ్రీమతి శైలజ, డా. శ్రీమతి రజనీలు కేసుల విషయంలో వారు న్యాయవాదులకు అందించిన సహకారాలను మరువలేనివన్నారు. బార్ మాజీ లేడీ సెక్రటరీ జయలక్ష్మి, రాణీలు, మహిళా న్యాయవాదులు మాట్లాడుతూ మహిళా దినోత్సవంనాడు నిర్వహించిన కార్యక్రమాలలో న్యాయమూర్తులు ఇరువురు పాల్గొని, న్యాయమూర్తులుగా కాకుండా మాతో కలిసిమెలిసి ఆడారన్నారు. అందరితో కలిసిమెలిసి పనిచేసిన న్యాయమూర్తులు అప్పుడే 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందారంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. న్యాయమూర్తులు ఇరువురు తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో గడపాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది, బార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎస్ కె.ప్రవీణ్ కుమార్ సేవలు అభినందనీయం:సిఎస్



**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించిన కె.ప్రవీణ్ కుమార్ సర్వీసులో మెరుగైన సేవలు అందించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి కొనియాడారు. స్పెషల్ సిఎస్ కె.ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి కనక దుర్గ పదవీ విరమణ సందర్భంగా సాధారణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. ఈవీడ్కోలు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ వివిధ హోదాల్లో పనిచేసి మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది తప్పని సరని,ఉద్యోగ విధులను మెరుగైన రీతిలో నిర్వహించడం ద్వారా మంచి మన్ననలు పొందవచ్చని తెలిపారు. 1990లో ఐఏఎస్ కు ఎంపికైన ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగ ప్రస్థానాన్ని రాజమండ్రి సబ్ కలక్టర గా మొదలు పెట్టారని గుర్తు చేశారు.ప్రవీణ్ కుమార్ మంచి మానవతా భావాలు గల వ్యక్తని కొనియాడారు.ప్రవీణ్ కుమార్ తన కేరీర్ వివిధ హోదాల్లో మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు.ఆయన శేష జీవితమంతా సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో సాగాలని సిఎస్.జవహర్ రెడ్డి ఆకాంక్షించారు. అదే విధంగా సహాయ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఆకుల వెంకట కనకదుర్గ తన కేరీర్ లో మెరుగైన సేవలు అందించారని ఆమె సేవలను కొనియాడారు. స్పెషల్ సిఎస్ గా పదవీ విరమణ చేసిన కె.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన తనకు సహకరించిన అధికారులు,సిబ్బంది అందరికీ పేరు పేరున ధన్యవాధాలు తెలియజేశారు. ఉద్యోగులు టీంగా ఉండి సేవలు అందించ గలిగితే ప్రభుత్వానికి మంచి సేవలను అందించ వచ్చని అన్నారు.తన కేరీర్ లో అధిక శాతం సర్వీసు ఐటి శాఖలో జరిగిందని గుర్తు చేశారు.తన కుటుంబంలో 10 మందికి పైగా అఖిల భారత అధికారులుగా సేవలందించారని వారిలో తాను 9వ వాడిని కాగా తన భార్య సునీత 10 వ్యక్తని అన్నారు. పదవీ విరమణ చేసిన కనకదుర్గ మాట్లాడుతూ తన కేరీర్ లో సహకరించిన అధికారులు, సిబ్బంది అందరకీ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ,సెక్రటరీ పొలిటికల్ డా.ఎన్.యువరాజ్, ముఖ్య కార్యదర్శి కె.సునీత తదితరులు మాట్లాడుతూ స్పెషల్ సిఎస్.ప్రవీణ్ కుమార్ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పదవీ విరమణ చేసిన ప్రవీణ్ కుమార్,వెంకట కనకదుర్గలను దుశ్శాలువ,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్ స్వాగతం పలికగా జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు వందన సమర్పణ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్లు రెహానా బేగం,డా.ఉదయ భాస్కర్,సాధారణ పరిపాలన శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది, సచివాలయం వివిధ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కడపు శ్రీనివాస్ మిత్రమండలి మజ్జిగ పంపిణీ



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విజయలక్ష్మి జ్యూయలరీస్ అధినేత కుక్కడపు శ్రీనివాస్ మిత్ర మండలి ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ లార్డ్ కే శ్రీ రాంబాబు ,ముత్తం శెట్టి శ్రీనివాసరావు నందమూరి వెంకటేశ్వరరావు బోనం మహేశ్వరరావు గంధం వెంకటేశ్వర రావు షరీఫ్ శ్రీనివాసరెడ్డి శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర వారి ఆలయ చైర్మన్ వెంకటరత్నం హనుమాన్ లడ్డు కోట రాధాకృష్ణ గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి : తంగెళ్ళ ఉదయ్



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** జనసేన, తెదేపా,భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు శెట్టిబలిజ సంఘీయులు అంత కలిసి పనిచేయాలని కూటమి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చా రు.కాకినాడ సరోవర్ పోర్టుకో లో కాకినాడ సిటి శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు చొల్లంగి వీరబాబు అధ్యక్షత వహించగా కూటమి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటి అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెసంగి ఆదినారాయణ, బొలిశెట్టి సత్య, శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కూడిపూడి సత్తిబాబు, బి.సి.సెల్ అధ్యక్షులు ఒమ్మి బాలాజీ,పెంకే శ్రీనివాస బాబా పెద్ద సంఖ్యలో సంఘీయులు పాల్గొన్నారు.

# వైసీపీపై నమ్మకం లేకే తెలుగుదేశం పార్టీలోకి చేరికలు - కోలుసు నితిన్ కృష్ణ



**నూజివీడు, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ముసునూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులను నూజివీడు నియోజక వర్గజనసేన బీజేపీ పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి తనయుడు కొలుసు నితిన్ కృష్ణ టిడిపి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్, వైసీపీపై నమ్మకం లేకే తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. అధికార పార్టీ మోసపూరిత మాటలు విని ప్రజలు విసిగిపోయారనీ, తెలుగుదేశం కూటమి వైపు ప్రజలంతా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారు. తాజాగా ముసునూరు మండలం ముసునూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తలకొండ రంగారావు, పోతురాజు నవీన్, భాను, శ్రీనివాసరావు, నరసింహారావు, రాజేష్, మానికల నాగరాజు, శ్రీను, నరేంద్ర, శ్రీనివాసరావు, నల్లిబొయిన అశోక్ బాబు, గోపిరాజు, నారాయణ, పంగిడయ్య, శివయ్య, గంగుల ధర్మారావు, ఉపేంద్ర, పిన్నిబోయిన శ్రీను, కొప్పుల మురళి, మానిగల సాయి, సాకిరి నరేంద్ర రావు, గోపాలకృష్ణ, కట్టబోయిన ఏసురత్నం, చింత రమేష్, చిన్ని శ్రీనివాసరావు, తోటకూర నరసింహారావు, పంగిడియ్య, ఎలిగే శివ, తలకొండ నాగలక్ష్మణ,తాడి శ్రీను, శెట్టి ప్రభాకర్ రావు, తలకొండ పోతురాజు మొత్తం 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

# పవన్ కళ్యాణ్ గెలిస్తే నా పేరు మార్చుకుంటా : ముద్రగడ

● పిఠాపురంలో పవన్ ను ఓడిస్తా ● జనసేన త్వరలో ఫ్యాకప్



**కిర్లంపూడి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం సంచలన వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడించలేని పక్షంలో నా పేరు మార్చుకుంటానని సవాలు విసిరారు.అలా జరగకపోతే నా పేరు ముద్రగడ పద్మనాభం కాదని పద్మనాభ రెడ్డి అని మార్చుకుంటారని కిర్లంపూడిలో విలేకరుల సమావేశంలో తెలిపారు.పవన్ కళ్యాణ్ బూతులు మాట్లాడుతున్నాడని, షయము మీద అవగాహన లేకో,తెలుసుకోవడానికి ఖాళీ లేకో పవన్ మాట్లాడు తున్నాడని విమర్శించారు. తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న జ్యోతుల నెహ్రూ అప్పుడు వైసీపీలోనే ఉన్నాడని తెలుసుకోమని, తుని రైలు సంఘటనకి చంద్రబాబు కారణమని పవన్ కళ్యాణ్ తెలుసుకో వాలని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ నాపై తప్పు దు మాటలు మాట్లాడుతు న్నాడని,నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు.వైసీపీ కాపు ఎమ్మెల్యేలను తిట్టడానికి పవన్ కి హక్కు ఏంటని,కాపు ఉద్యమానికి ఎప్పుడు మద్దతు ఎందుకు ఇవ్వలేదన్నారు.నేను చవటను,దద్దమ్మను, కాపులు కోసం నువ్వు ఎందుకు రోడ్డు ఎక్కలేదని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం ఎందుకు పారిపోయి వచ్చాడని, అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటన్నారు.సినిమాలలో నటించండి, రాజకీయా లు లో కాదని,నీ పార్టీ త్వరలో ఫ్యాకప్ అవుతుందని జోస్యం చెప్పారు. పిఠాపురంలో నిన్ను తన్ని తరిమేస్తారని హెచ్చరించారు.రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదన్నారు.నన్ను తీహార్ జైలుకి పంపించాల ని చంద్రబాబు ప్రయత్నం చేసాడని తెలిపారు. 1978లో చంద్రబాబు,నేను ఒకేసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్ళామని, 78లో చంద్రబాబు శిధిలమైన పెంకుటిల్లుకు మరమ్మతులు చేయించడానికి కూడా డబ్బులు లేవు కదా ఆ సంగతి మర్చిపోయారా, అప్పుడున్న పరిస్థితి ఏమిటి,ఇప్పుడున్న పరిస్థితి ఏంటని, మీకు అప్పుడున్న ఆస్తులు ఎంత, ఇప్పుడున్న ఆస్తులు ఎంతో వివరాలు తెలియజేయగలరని ముద్రగడ చంద్రబాబుకు సవాల్ విసిరారు.

# బాపులపాడు గ్రామం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపును అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

● వంశి అన్న గెలుపు కోసం మండుతున్న ఎండలు సైతం లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తున్న సరిపల్లి కమలా కిరణ్



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామపంచాయతీ పరిధిలో రాణిమ్మ తల్లి గుడి ఏరియా ఎన్టీఆర్ కాలనీ కరెంట్ ఆఫీస్ ఏరియా మరియు ఐదవ వార్డ్ నందు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ మరియు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ల గెలుపును కాంక్షిస్తూ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్టేట్ నాటక రంగ డైరెక్టర్ మరియు బాపులపాడు మండల అధ్యక్షులు అయిన నక్కా గాంధీ, మండల కన్వీనర్ అవిరినేని, శేషగిరిరావు, సర్పంచ్ సరిపల్లి కమల బాయ్, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, బాపులపాడు పీఏసీఎస్ అధ్యక్షులు దయాల విజయ నాయుడు, బాపులపాడు టౌన్ ప్రముఖులు కొల్లి వెంకట్రావు కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్ మూర్తి,యువజన విభాగం మద్దాల కిన్ను, బాణాల వెంకటేశ్వరరావు, కోల రంగారావు, ముంతాజ్, బాణాలు రంగారావు, బాబులు, షేక్ ఖాదర్ వలీ భాష, సయ్యద్ జానీ భాష, మక్బూల్, గోళ్ళ వినయ్, షేక్ నాగూర్, షేక్ ఆదిల్, సుబ్రహ్మణ్యం, కాగితాల సునీల్, వెంకట్రామయ్య, కోట ప్రకాష్, పసుపులేటి ఆంజనేయులు, కరీమున్నీసా, షకీలా, నగీనా, కల్పన, పిసిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రా లు దోహదపడతాయి - ఏటుకూరి

● గ్రామ పంచాయితీ కర్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు







**జి.కొండూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ప్రజల దాహార్తిని తీర్చడాని కి చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు వెల్లడిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు ఎక్కువ గా ఉన్నాయనీ, గ్రామ పంచాయితీ కార్యాలయాలకు వచ్చివెళ్లే ప్రజలకు మంచినీటి కొరత నివారించుటకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో అలాగే తాను ఇంచార్జి గా విధులు నిర్వహిస్తున్న వెల్లటూరు, చిన నందిగామ,గుర్రాజు పాలెం, చెవుటూరు,హెచ్. ముత్యాలం పాడు,కందులపాడు గ్రామ పంచాయితీ కర్యాలయాలలోనూ చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి మంగళవారం పదవీ విరమణ చేస్తున్న ఆరుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయం లో నగర పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ గౌరవ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీవిరమణ పొందిన వారిలో కె.వేంకటేశ్వరరావు సబ్ఇన్స్పెక్టర్ సి.ఎస్.బి, ఎం.డి.గౌస్ సబ్ఇన్స్పెక్టర్ పి.సి.ఆర్, ఎం.డి. షరీఫుల్లా అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ సి.సి.ఎస్, కె.బాబురావు అసిస్టెంట్ రిజర్వు సబ్ఇన్స్పెక్టర్ సి.ఏ.ఆర్, ఎం.వి.బాస్కర రావు, ఏ.ఆర్.హెడ్ కానిస్టేబుల్ సి.ఏ,ఆర్, పి.వెంకటేశ్వరరావు ఏ.ఆర్.హెడ్ కానిస్టేబుల్ సి.ఏ,ఆర్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. కె.శ్రీనివాసరావు , ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.ఎస్.బి, టి.కనకరాజు, ఏ.ఓ. రంగారావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య , అసోసియేషన్ సభ్యులు మరియు సి.పి.ఓ. అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి జీవనోపాధి కల్పనకు కూలింగ్ బాక్స్ అందజేత



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గణపతి తనకాళ్ళపై తాను నిలబడాలని హరీష్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సంచార విక్రయ దుకాణం ఏర్పాటు చేసి దానికి అవసరమైన సామాన్లు అందిస్తున్న తలాటం హరీష్ సేవలు అభినందనీయమని కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ పేర్కొన్నారు.కాకినాడ సాంబమూర్తినగర్ లోగల విభిన్నప్రతిభావంతుడైన గణపతి వ్యాపారం నిమిత్తం ఏర్పాటు చేసిన సంచార విక్రయ దుకాణంలో వేసవి సందర్భంగా కూల్ డ్రింక్స్ వాటర్ బాటిల్స్ ను అమ్ముకునేందుకు అవసరమైన కూలింగ్ బాక్స్ హరీష్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలాటం హరీష్ అందించగా మంగా వెంకట శివరామకృష్ణ చేతుల మీదుగా అందజే సారు. ఈసందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల కారణాల వల్ల ఇబ్బందులు పడు తున్నారు వారిని గుర్తించి వారికి అవసరాలు తీరుస్తున హరీష్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్లో కన్నబాబు ప్రచారం..



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక 49వ డివిజన్ S.అచ్చుతాపురంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు సేవాకార్యక్రమాలలో పాల్గొనాలి






**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ తీరికసమయాల్లో సేవాకార్యక్రమాలలో పాల్గొంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జిల్లా కలెక్టర్ జె.నివాస్, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆఫీసు బేరర్ల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో అధ్యక్షులు కె.పద్మనాభం సారధ్యంలో జిల్లా కలెక్టర్ నివాస్, ఎస్పీ సతీష్ కుమార్ లను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, ఎస్పీ లు నూతన కమిటీని అభినందించారు. కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి టి. నూకరాజు, ఉపాధ్యక్షులు జివన్ మూర్తి, ఎస్వీ. నిత్యానందరావు, జి.గోపాలకృష్ణ,కార్యదర్శి టి. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నపల్లి లో నాయకర్ కు ఘన స్వాగతం



**నర్సాపురం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నర్సాపురం ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ కు నర్సాపురం పట్టణం పొన్నపల్లి, మాధవాయపాలెం, చలవపేట ప్రాంతాల్లో ఘన స్వాగతం లభించింది. నాయకర్ తో పాటు తెదేపా నాయకులు పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడు, బిజెపి ఇంచార్జి మేకల సతీష్ లకు వేద పండితులు ఆశీర్వచనాలు ఇస్తూ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆది పరాశక్తి నృత్య నికేతనం సంస్థ చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగత ప్రదర్శన చేశారు. తీన్ మార్ దప్పుల శబ్దాలు, పూల వర్షంతో యువత ఆత్మీయ స్వాగతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అడుగడుగునా నాయకర్ కు మహిళలు హారతులు బ్రహ్మరథం పట్టారు. అదే విధంగా అభిమానులు గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ, ఓటర్లను ఓట్లు తమ జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు పైన, బిజెపి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఎన్నికల గుర్తు కమలం పైన వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పొన్నమండ నాగేశ్వరరావు, తిరుమాని శశిదేవి, పొన్నాల నాగబాబు, పొన్నమండ యుగంధర్, కోలా కృష్ణంరాజు, తమ్ము ప్రసాద్, తిరుమాని గోవిందరాజు, బర్రె జగదీష్ , వరసిద్ధి వినాయక యూత్ సభ్యులు ఆధ్వర్యం వహించారు.

# రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టనున్న వైసిపి

● రాష్ట్రంలో సిఎం బస్సు యాత్రకు విశేష స్పందన. ●ఎక్కడ చూసిన వేలసంఖ్యలో బారులు తీరుతున్న జనం.. ● జన నేత జగనే మా గుండె చప్పుడంటున్న జనం. ●పేద ప్రజలకు,రైతులకు అండగా నిలబడేది వైసిపి ప్రభుత్వమే. ●రాష్ట్రంలో కూటమి కుదేలు. ● టిడిపి,జనసేనకు రెబల్స్ షాక్ ● ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించనున్న వైసిపి. ● చరిత్రహీనులుగా మిగలనున్న చంద్రబాబు అండ్ కో.. ● ప్రజల అశీర్వాదం మాకే ఉంది. ● ఎంఎల్సీ మొండితోక అరుణ్ కుమార్



**నందిగామ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించనుందని,ప్రజల అశీర్వాదం తమకే ఉందని వైసిపి ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్రంలో నేడు ఉన్న పరిస్థితులను ఉద్దేశించి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి కుదేలైందని,ఎక్కడ చూసిన టిడిపి,జనసేన నేతలు అధిష్టానానికి షాక్ ఇస్తున్నారు పదుల సంఖ్యలో అధినేత చంద్రబాబు మాట నమ్మమంటు టిడిపి నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారంటేనే అ. పార్టీ పని అయిపోయిందని అర్థమౌతుంది.జనసేనకు గుర్తు కేటాయించే హోదా రానందున రెబల్,ఇండిపెండెంట్ అభ్యర్థులకు సైతం గ్లాసు గుర్తు చేటాయిచడం జనసేనకు తలనొప్పిగా మారిందని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని,విశ్వసనీయత అంటే సిఎం జగన్మోహనరెడ్డి పేరు గుర్తోస్తుందని తెలిపారు.కేవలం 58నెలల్లో సంక్షేమం,సుపరిపాలన,రైతులకు భరోసా కల్పించడం,నాణ్యమైన విద్య, పేదలకు కార్పోరేట్ వైద్యం,మరేన్నో పథకాలు సిఎం జగన్మోహనరెడ్డి అలోచనల్లోనుంచి వచ్చినవేనని అరుణ్ కుమార్ వివరించారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమానికి అర్థం చెప్పే విధంగా సచ్చివాలయాల ద్వారా సోంత గ్రామల్లోనే వందలాది సేవలు అందిస్తున్నారని,వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటిటికి పెన్షన్లు అందిస్తున్న గోప్ప మానవతా వాది సిఎం జగన్నన్నేనని అన్నారు.రాష్ట్రంలో పేదలకు మేలు చేస్తుంటే ఎల్లో మీడియాకు మాత్రం ఇవి ఎమి కనిపించవు,వినిపించవు వారికి కావల్సింది చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే తప్ప ప్రజా సంకేమం కాదు అని మండి పడ్డారు. రానున్న ఎన్నికల్లో ప్రజా మద్దత్తు వైసిపికే ఉందని గ్రహించిన టిడిపి,జనసేన ఎల్లో మీడియా నిరాధారమైన,అసత్య ఆరోపణలకు అధ్యం పోస్తున్నాయాని అగ్రహం వ్యక్తం చేశారు,ఎన్ని కుట్రలు చేసిన దేవుడి చల్లని చూపు,ప్రజల అశీస్సులు మాకే ఉన్నాయని ఎంఎల్సీ మొండితోక అరుణ్ కుమార్ చెప్పారు.ఇప్పటికైనా చంద్రబాబు అండ్ కో తప్పుడు ప్రచారాలు మానుకోక పోతే ప్రజాక్షేత్రంలో చరిత్ర హీనుడిగా మిగలడం ఖాయమని హితవు పలికారు.నందిగామ నియోజకవర్గం లో వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన రావు ప్రచారానికి విశేషమైన జనాదరణ వస్తుందని,వైసిపి ప్రచారానికి ప్రజలే ముందుకు వచ్చి స్వాగతం పలుకుతున్నారంటేనే వైసిపి పట్ల ప్రజలకు ఎంత నమమ్మకం ఉందో తెలుస్తుందన్నారు.ఇంతటి ప్రజానమ్మకమే జగన్మోహనరావు గెలుపు ఖాయమని తెలిపారు.నియోజకవర్గం లో ప్రతి ఒక్కరు వైసిపి గెలుపునకు కృషి చేస్తున్నారని,రానున్న ఫలితాల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అరుణ్ కుమార్ జ్యోస్యం చెప్పారు.

# బిజెపి రోడ్ షో సందర్భంగా భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు

## బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు అడుగడుగునా జననీరాజనం...



**కూకట్ పల్లి, ఎప్రిల్ 30(వార్తాప్రభ):** మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ విజయాన్ని కాంక్షిస్తూ నిజాంపేట్ చౌరస్తా వద్ద బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రోడ్ షో



సందర్భంగా భారీ సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అడుగడుగునా బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు జననీరాజనం పలికారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గల నిజాంపేట్ భవ్యాస్ అపార్టుమెంట్ నుండి ప్రారంభమైన బీజేపీ భారీ రోడ్ షో లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ జనసందోహంతో నిజాంపేట్ వీధులన్నీ నిండిపోయాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అన్ని చోట్ల విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ లో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రోడ్ షో ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్ షో లో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ మాధవవరం రంగారావు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లోని చైత్యన్య నగర్ , సుమిత్ర నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే గాంధీ భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ , నాయి నేనీ చంద్రకాంత్ రావు,అల్లం మహేష్ ,ఆలయ కమిటీ మెంబర్స్ నర్సయ్య, బాలరాజు,నర్సింహ చారి, కృష్ణం రాజు,యాదగిరి, వేణు,సత్యనారాయణ, ఉమపతి,అనిల్ కుమార్, మల్లేష్,నవీన్ చారి,బాలకృష్ణ, అనిల్ కుమార్,రమేష్,శ్యామ్, లక్ష్మణ్,మరియు నరేందర్, ప్రభు,శ్రీహరి,మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ వృతి సేవా గుణానికి ప్రతీక

## నిమ్రా నర్సింగ్ కాలేజీలో లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మని



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):–** నర్సులు నిస్వార్థం తో సేవకులతో పని చేస్తారని అని నిమ్రా విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి అన్నారు. జూపూడి నిమ్రా నర్సింగ్ కళాశాలలో మంగళవారం లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మని కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ అంటే వృత్తి కాదని బాధ్యత అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ను గుర్తు చేసుకుంటూ నర్సింగ్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థులు నిస్వార్థంగా సేవ చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేశ్వరి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. నిమ్రా విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ నారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యా సంస్థ ద్వారా సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని,వైద్య రంగంలో టెక్నాలజీతో ఉపయోగించి నూతన వైద్య విధానంతో అత్యుత్తమ సేవలు లభించడం శుభ పరిణామని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ కృష్ణమూర్తి,మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ బాబులాల్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామల దేవి,డా.అబ్దుల్ బాజీ,నర్సింగ్ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తీస్ రీ బార్ వికసిత్ భారత్ కోసం మోడీ!!

- ప్రజల సంక్షేమం కమలంతోనే
- బిజెపికి ఓటు దేశ రక్షణకు భరోసా
- కందుల సంధ్యారాణి, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్



**పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** తీస్ రీ బార్ వికసిత్ భారత్ కోసం మోడీ నాయకత్వాన్ని మరోసారి ప్రజలందరూ ఓటుతో ఆమోదం తెలపాలి అని రామగుండం నియోజకవర్గ ప్రజలకు



సూచించారు బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం , పాలకుర్తి మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...... ప్రజల సంక్షేమం కమలంతోనే అని తెలిపారు. బిజెపికి ఓటు దేశ రక్షణకు భరోసా అని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పలువురు బిజెపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదిలో పది జీపీఏ పొందిన ఐఏఎస్!!

- 100% ఉత్తీర్ణత సాధించిన ఇండో అమెరికన్
- కష్టిస్తే సక్సెస్ కచ్చితంగా వస్తుంది
- పేరం హేమలత, ఇండో అమెరికన్ స్కూల్ డైరెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** పదిలో పది జీపీఏ పొందినది ఐఏఎస్ పాఠశాల విద్యార్థినీ టీ.అమృత. మంగళవారం విడుదలైన టెన్త్ ఫలితాలలో ఇండో అమెరికన్ స్కూల్ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. స్కూల్ టాపర్లుగా నిలిచిన అమృత (10), ఆర్ తేజస్విని (9.7), ఎస్ అక్షిత (9.7) లను పాఠశాల డైరెక్టర్ పేరం హేమలత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు. పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేసి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కష్టిస్తే సక్సెస్ కచ్చితంగా వస్తుంది అని దానికి ఉదాహరణ నేటి పదవ తరగతి ఫలితాలే అని విద్యార్థులతో అన్నారు డైరెక్టర్ హేమలత. కార్యక్రమంలో పాఠశాల టీచర్లు పూర్ణ చందర్, శివ, ఆయేషా, శ్రీనివాస్, సదానందం, ప్రసాద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికే తమ మద్దతు

## సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమికే తమ పార్టీ మద్దతు ఇస్తున్నట్లు సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ ప్రెస్‌మీట్‌లో ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలు తమ ప్రసంగాల్లో హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతమవుతోందని, రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని అవుతుందని చెప్పడం మరో ఉద్యమం చేయడానికేనని కుమార్ చౌదరి యాదవ్ అన్నారు. హైదరాబాద్ తెలంగాణ ప్రజలకు, తెలుగువారికి గుండికాయ లాంటిదని తెలంగాణ రాష్ట్రం విడిపోయినా ఎలాంటి ఉద్యమాలు చేయకుండా, విభేదాలు లేకుండా తెలుగువారే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు అందరం కలిసి హైదరాబాద్‌లో జీవిస్తున్నామని అందుచేత ఇలాంటి ఉద్యమాలను రెచ్చగొట్టి ఓట్లు సంపాదించాలని కేసీఆర్ ఉద్దేశ్యం అని కుమార్ చౌదరి యాదవ్ తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీగారు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వేలు, విశాఖ ఉక్కు, ఎల్ఐసీలను ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరం. ఇలా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేయడం దేశానికి ప్రమాదకరం కాబట్టి ఇండియా కూటమికి తాము పూర్తిగా మద్దతునిస్తూ అందరిని కలుపుకుని ఇంటింటికి ప్రచారం సాగిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకి అండగా నిలుస్తుంది.- బండి రమేష్,

## సీ ఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయండి–టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఎప్రిల్ 30 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గంలో రేపు సాయంత్రం 6 గంటలకి జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రోడ్ షో, మూసాపేటలో కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయుటకు బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డా.సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించినట్లే పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డిని కూడా కూకట్ పల్లి ప్రజలు భారీ మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ఆ పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి గెలుపే లక్ష్యంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం...



**కలువాయి ఏప్రిల్ 30 (వార్తప్రభ)** నెల్లూరుజిల్లా కలువాయి మండల కేంద్రంలో రెండో రోజు టిడిపి,బీజేపీ, జనసేనా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చేసే సంక్షేమ, అభివృద్ధి పనులను గురించి టిడిపి నాయకులు చల్లా రఘురామిరెడ్డి మరియు కలువాయి మాజీ సర్పంచ్ చల్లా ఇందిరా, శివారెడ్డి, బీజేపీ నాయకులు దండు పెంచలయ్య ఇంటింటికి గడపగడపకు తిరిగి తెలియచేశారు. ఎన్డీయే బలపరిచిన అభ్యర్థులు తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ రావు కు కమలం పువ్వు గుర్తుపైన, వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న కు రామకృష్ణకు సైకిల్ గుర్తపై ప్రజలు పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యూత్ జిల్లా కార్యదర్శి కారుమంచి నరేష్, టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సోమయ్య యాదవ్, టిడిపి నాయకులు జగదల్ నాయుడు, గడ్డం కిషోర్ రెడ్డి జనసేనా మండల అధ్యక్షులు మనోహర్, జనసేనా నాయకులు నరేష్ మరియు బీజేపీ, టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లీడర్ మాతృమూర్తికి ఎమ్మెల్యే పరామర్శ!!

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ లీడర్ పెద్దెల్లి ప్రకాష్ మాతృమూర్తిని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం ఆస్పత్రిలో పరామర్శించారు. వైద్యులను ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలి అని సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీకి అడ్డాల దంపతుల రాజీనామా!!

## జిల్లా అధ్యక్షుడికి పంపించిన రిజైన్ లెటర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** బీఆర్ఎస్ పార్టీకి అడ్డాల దంపతులు రామస్వామి, స్వరూప రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక లేఖలో పార్టీ పదవులకు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు....ఆ లేఖను జిల్లా అధ్యక్షుడికి పంపించినట్లు ప్రకటనలో వివరాలను తెలిపారు. వ్యక్తిగత ఆలోచనతో రాజీనామా చేస్తున్నట్లు, గతంలో పార్టీకి సేవ చేసుకునే అవకాశం కలిగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజీనామాలను ఆమోదించాలని లేఖలో కోరారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీచింది.

## పార్లమెంట్ ఎన్నికల్లో అది సునామి కావాలి – డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



**దంతాలపల్లి ఏప్రిల్ 30(వార్తా ప్రభ)** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీచిందని జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ బిజెపి పార్టీలకు అది సునామి కావాలని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం దంతాలపల్లి మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమావేశాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం జరిగిందని, జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను బొంద పెట్టడం ఖాయమని వారు జోష్యం చెప్పారు. గత పది ఏళ్లుగా కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడి పాలన మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, వారు తెలిపారు. దాని మూలంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఏ నమ్మకం పెట్టి అధికారం కట్టబెట్టారో , కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ లను అమలు చేసి తీరుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడవకముందే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకు వంటగ్యాస్, గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల రూపాయలను, ప్రవేశ పెట్టడం జరిగిందని వారు తెలిపారు. ఆగస్టు 15 లోపే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయబోతున్నామని వారు తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మరొక్కసారి నిరూపించుకోబోతుందని వారు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, మిగులు బడ్జెట్ తో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందని రాష్ట్రంలో దాదాపు ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించిన దౌర్భాగ్యుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు ఒకరివి భోగాలు మాత్రం కల్వకుంట్ల కుటుంబానికి దక్కడం జరిగిందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని, వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు ఉండాలన్న, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే తప్ప ప్రజలకు మరో క మార్గం లేదన్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయిన బలరాం నాయక్ ను అత్యంత మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓ సైనికుడు లాగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం

## పాఠశాల కరస్పాండెంట్ అనుమండ్ల దేవేందర్ రెడ్డి



**తొర్రూర్ ఏప్రిల్ 30(వార్తా ప్రభ)** ఎస్ ఎస్ సి–2024 ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన పదవతరగతి ఫలితాల్లో తొర్రూరు పట్టణం కేంద్రంలో ఉన్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు 100 % శాతం ఫలితాలతో పాటు 10/10 జి పి ఏ సాదించారు. పాఠశాలకి చెందిన వి.జోమెరియా అనే విద్యార్థిని 10/10 జి పి ఏ సాధించింది . అంతేకాకుండా 20 మంది విద్యార్థులు 9.0 పైన సాధించారు. 10/10 సాదించిన జోమెరియాను పాఠశాల కరెస్పాండంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి డైరెక్టర్ నాగిరెడ్డి ,సంపత్ , ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎడిటోరియల్

## బీజేపీ మీద గుర్రుగా టీడీపీ ?

బీజేపీతో పొత్తు అంటే ఎగిరి గంతేసి పెట్టుకుంది తెలుగుదేశం. అదే ఈ రోజు కొంప ముంచుతోందా అంటే అవును అంటున్నారు. అసలు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన బీజేపీకి ఏపీలో ఆరు ఎంపీ సీట్లు పది ఎమ్మెల్యే సీటు ఇవ్వడం కంటే వల్లమాలిన ఆలోచన వేరేఅది ఉండదని అంతున్నారు. బీజేపీతో పొత్తు అని వెంపర్లాడటం వల్లనే కమలం పార్టీ ఏపీని కూటమిని లైట్ తీసుకుంటోందా అనన్ చర్చ నడుస్తోంది.వ్యవస్థలు తమకు సహకరించేలా చూసేందుకే పొత్తు అంటే ఈ రోజుకీ అది జరగడం లేదు అన్నది టీడీపీ శిబిరంలో వినిపిస్తున్న మాట. ఈ రోజు కూడా ఏపీలో వైసీపీ ప్రభుత్వమే దర్జాగా పనిచేస్తోంది అని కూడా వాపోతున్నారు. ఏపీలో అధికారుల నుంచి అంతా తమ మాట ఎక్కడా వినడం లేదు అన్న బాధ ఉంది.కీలక ప్లేస్ లలో పోస్టింగులు కొత్తవి వేయాలని ఉన్న వారిని బదిలీ చేయాలని గత పదిహేను రోజులుగా డిమాండ్ల మీద డిమాండ్లు పెడుతూంటే కూడా పట్టించుకోలేదు అని అంటున్నారు. ఇక వీటికి పరాకాష్ట అన్నట్లుగా గాజు గ్లాస్ గుర్తుని ఫ్రీ సింబల్ గా చేశారు. అది టీడీపీ కూటమి విజయావకాశాలను భారీగా దెబ్బ తీసేలా ఉందని అంటున్నారు.దీంతో బీజేపీ మీద టీడీపీ మంట ఒక్కలా లేదు అని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో ఏమి జరుగుతోంది. కూటమి కడితే ప్రయోజనం ఏమిటి అన్న చర్చ తమ్ముళ్ల నుంచి పెద్ద నేతల దాకా మొదలైంది అని అంటున్నారు.బీజేపీ నుంచి అనుకున్న సాయం అందడం లేదని బాధ అయితే ఉందిట. పోలింగ్ కి ఇంకా 13 రోజులు మాత్రమే టైం ఉంది. అతి తక్కువ టైం అయినా విలువైనది. ఈ టైం లో అయినా బీజేపీ దారికి వచ్చి కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకపోతే పొత్తు పెటాకులే తప్ప ఉపయోగం ఏమిటి అని అంటున్నారు.ఏది ఏమైనా 2014లో ఇలా జరగలేదని గుర్తు చేసుకుంటున్నారు. ఒకసారి పొత్తు పెట్టుకుని మధ్యలో విడిపోయి మళ్ళీ కలిస్తే మనసులు కలవలేదని ఆ కాపురం ఇలాగే ఉంటుందని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీలో కూటమి ప్రచార భారం అంతా టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చూసుకుంటున్నారు. బీజేపీ నుంచి అగ్ర నేతలు వస్తారని చూసినా అది జరగలేదు.ఇక కూటమి తరఫున మ్యానిఫేస్టోని ప్రధాని మోడీ చేతుల మీద అవిష్కరిద్దామని చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. మోడీ ఏపీ పర్యటన వరసబెట్టి వాయిదా పడుతుండడంతో చంద్రబాబు పవన్ మాత్రమే ఆవిష్కరిస్తున్నారు. మొత్తానికి చూస్తే బీజేపీ ఏపీ విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటేనే తప్ప కూటమి లో ఐక్యత కనిపించేలా లేదు అని అంటున్నారు. అదే విధంగా కూటమి సాఫీగా సాగాలన్నా కమలం తనదైన తీరులో సాయం అందించాల్సి ఉందని అంటున్నారు.

## ఏదైనా ఉంటే రా ఒకే వేదిక మీదకు రా తేల్చుకుందాం - డిఎన్ఆర్

### పిచ్చి ముదిరి ఇక్కడ ప్రతిపక్ష నాయకుడు మా మీద వల్గర్ వీడియోలుతో దుష్ప్రచారం.






**కలిదిండి ఏప్రిల్ 30 (వార్తా ప్రభ)** ఈ రోజు ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా లోడిదలంక, పడమటిపాలెం గ్రామాలలో ప్రజలను, ఉపాధి హామీ కూలీలను పలకరించగ ప్రతి అక్కా చెల్లెమ్మలు మా బిడ్డల చదువు కోసం అమ్మవడి,మా కోసం వైస్సార్ చేయూత, మా అత్తయ్య మావయ్య ల కోసం వైస్సార్ పింఛన్ కానుక అందిస్తున్నారని అలాగే చెప్పిన దానికంటే మిన్నగా అందిస్తున్న జగన్ కే మాఓటు అని తెలుపుతున్నారని తెలిపారు.ఇక్కడ ప్రతిపక్ష నాయకుడికి పిచ్చి ముదిరి మా మీద వల్గర్ వీడియో తీసి దుష్ప్రచారం చేసిన వారి మీద పోలీస్ స్టేషన్ మీద కంప్లైంట్ ఇస్తే, అదిగో మా నాయకులను పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్లి బెదిరిస్తున్నారని హడావిడి చేస్తున్నాడు.అంటే ఆ వల్గర్ వీడియోలకు మూల కారణం నువ్వేనా అని అడుగుతున్నా,ఎన్నికల సమయంలో కులాలు,మతాలు కుటుంబాల లో చిచ్చు పెట్టి సిగ్గు,లజ్జా లేకుండా నీ తొత్తులతో ఫేక్ వీడియోలు చేయిస్తున్నావు,ఏదైనా ఉంటే రా ఒకే వేదిక మీదకి రా తేల్చుకుందాం ఎవరు ఏమిచేశారో.ఈ సమాజంలో చీడ పురుగులకు మద్దతు ఇస్తూన్న నీకు మానవత్వం ఉందా,నీ లాంటి దుర్మార్గులందరికి మే 13 తో బుద్ధి చెబుతాం రెడీగా ఉండండని కైకలూరు శాసన సభ అభ్యర్థి డిఎన్ఆర్ పేర్కొన్నారు.కైకలూరు వైస్సార్సీపీ శాసనసభ అభ్యర్థి డిఎన్ఆర్ ఈ రోజు ఉదయం కలిదిండి మండలం లోడిదలంక, పడమటిపాలెం పంచాయతీ పరిధిలో ని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 44వ రోజుగా ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలియజేస్తూ,ముందుకు సాగారు. వీధి వీధినా ఎమ్మెల్యే డిఎన్ఆర్ స్వాగతం పలుకుతూ, హారతులు పడుతూ భారీ ర్యాలీగా వెంట కదిలారు. చెప్పిన పథకం చెప్పినట్లుగా చెప్పిన సమయమునకు అందించిన ఏకైక నాయకుడు మన ముఖ్య మంత్రి జగన్, మాట ఇస్తే మాటకు కట్టుబడే ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం, ప్రతి సంక్షేమ ఫలాలను అర్హత ఒక్కటే ప్రామాణికంగా ఎటువంటి అవినీతి, దళారీ వ్యవస్థ లేకుండా అందించిన సంక్షేమాలను గ్రామ సచివాలయాల ముందర ప్రదర్శించి పారదర్శక పాలన అందిస్తున్న జగన్ ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని అలాగే శాసన సభ అభ్యర్థి గా నన్ను, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ దీవించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశరరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, సర్పంచ్ సాన మీనా సరస్వతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిట్టూరి వెంకటేశ్వరరావు, చిట్టూరి వాసు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు, అభిమానలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నాతోనే సాధ్యం

### జన జాతరగా సాగిన ప్రచార ర్యాలీ

**జగ్గయ్యపేట ఏప్రిల్ 30 (వార్తప్రభ)**నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే సత్తా తనకే ఉందని, గతంలో



గానీ ఈ ఐదు సంవత్సరాల పాలనలో కానీ అభివృద్ధి అంటే తన పేరే ఉందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, తోటచర్ల, వెంకటాపురం, పొన్నవరం గ్రామాలలో ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించారు. గ్రామాలలోని ప్రచార రథంపై తిరుగుతూ ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలుపుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు తనకు, ఎంపీ కేశినేని నాని కి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉందని, గతంలో కంటే మరింత మెరుగ్గా జగనన్న పాలన సాగనున్నదని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని అన్నారు. అందులో తోటచర్ల గ్రామంలో 43 లక్షలతో సచివాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పొన్నవరం గ్రామం నందు గ్రామస్తులు డెంగ్యూతో బాధపడుతున్నారనే విషయాన్ని తెలుసుకొని 10 లక్షల కేటాయించి సైడు డ్రైన్లు నిర్మించామన్నారు. అభివృద్ధి చేసింది వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమేనని దీనిని ప్రజలందరూ గమనించాలని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నాని ని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభాను తనను మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

## న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తా

### ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**న్యాయవాదుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. విజయవాడ బార్ అసోసియేషన్ ను సోమవారం సుజనా సందర్శించారు. సుజనాకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగాల శివరామ ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సుజనా చౌదరి ముఖాముఖి మాట్లాడి సలహాలు సూచనలు స్వీకరించారు. వైసీపీ




పాలనలో ఏపీ అధోగతి పాలైందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి పునర్నిర్మాణం, ఏపీ అభివృద్ధికి చేపట్టే కార్యాచరణను వివరించారు. ఢిల్లీలో ఉన్నప్పుడు విభజన సమస్యల కోసం పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. నూతలపాటి వెంకటరమణ, కోకా సుబ్బారావు, కనకమేడల రవీంద్ర వంటి వారు న్యాయవాద వృత్తిలో అగ్రస్థానానికి వెళ్లారని ప్రస్తావించారు. న్యాయవాదులకు ఎల్లవేళలా అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.న్యాయవాదులు ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయమని కోరగా ఎన్నికల కోడ్ పూర్తయిన వెంటనే సుజనా ట్రస్ట్ నుంచి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ లీగల్ సెల్ ప్రముఖ్ కె.మల్లికార్జున మూర్తి, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ జన్ను శ్రీధర్, మువ్వల జయప్రకాష్, యు.శ్రీనివాసరాజు, పీడీఎస్ నారాయణ, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో అవగాహన



**కనిగిరి ఏప్రిల్ 30 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మోపాడు బంగ్లా, గంగానగర్, వాకం వారి పల్లి లలో మంగళవారం మోపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, టిడిపి శ్రేణులు కామిరెడ్డి తిరుపతిరెడ్డి, షేక్ బాషా, మట్లే రాహుల్ యాదవ్ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు మేలు చేకూరుతుందని, బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ తో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కూటమితో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఫ్యాను రెక్కలు విరగడం తధ్యమని మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, కామిరెడ్డి తిరుపతిరెడ్డి, షేక్ బాషా, మట్లే రాహుల్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### టి.డి.పి.అభ్యర్థి కొలుసు పార్థసారథి....



**నూజివీడు,ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముసునూరు మండలం సురేపల్లి, రమణక్కపేట గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి,మాజీ మంత్రి కొలుసు పార్ధసారధి ,మరియు మాజీ మంత్రి వర్యులు కె .ఎస్. జవహర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి ఒక గుర్తింపు ఉండేదనీ,. అభివృద్ధికి చిరునామాగా, సంక్షేమానికి నిర్వచనంలా, రాష్ట్రంలో పాలన సాగేదన్నారు. కానీ గత ఐదేళ్ల పాలనంత దాడులు, దౌర్జన్యాలు,అరాచకాలు,ఆకృత్యాలు తప్ప ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించకుండా బటన్ నొక్కడే ప్రభుత్వ కర్తవ్యం అనేలా వ్యవహరించే మూరు?డు ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజలు దౌర్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, యువత జీవితాల కోసం చంద్రబాబు ఆలోచిస్తుంటే, జగన్ రెడ్డి మాత్రం యువతను తన అడుగులకు మడుగులొత్తేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇలాంటి దగాకోరు



పాలకులు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం అని సారధి తెలిపారు... యువత జీవితాలను చిత్తు చేసి అయినా, తన ఆస్తులు పెంచుకోవాలనుకునే జగన్ రెడ్డి లాంటి నాయకుల్ని రాష్ట్రం నుండి తరిమెందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు..... సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం, సాధికారత అందించడంతోపాటు సంపద, సృష్టి, చంద్రబాబు లక్ష్యం. ప్రజల ఆస్తులు తాకట్టుపెట్టే దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యసిద్ధులై పనిచేయాలని సారధి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు



## బీజేపీలో చేరిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ నగర అధికార ప్రతినిధి దాడి జగన్ సింహాచలం దేవస్థానం ధర్మకర్త దాడి దేవి మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , బిజెపి నాయకులు బోగవల్లి శ్రీధర్ , బిజెపి నాయకులు పైలా సోమి నాయుడు , టిడిపి నాయకులు ఎమ్మెస్ బేగ్ పాల్గొన్నారు. ఆగే పార్టీలో చేరిన వారు నడికుదిటి నాగరాజు పాము ప్రసాద్ సురేష్ రెడ్డి పైలా నాగలక్ష్మి మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్ కాళ్ల దుర్గారావు ఇంకా పెద్ద ఎత్తున మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు.

## సొంత గూటికి టిడిపి కార్యకర్తలు



**జగ్గయ్యపేట ఏప్రిల్ 30 (వార్తప్రభ)** పట్టణంలోని ఏడవ వార్డు ఆర్టీసీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్తలు, కళ్యాణం లక్ష్మి, కళ్యాణ అనిల్ కుమార్, కళ్యాణం రమ్య, కళ్యాణం రంగమ్మ, నలబోతుల భాగ్యమ్మ, కళ్యాణం సాంబ, షేక్ మణి, ఎం రమేష్, బి సుజాత, స్వాతి, బి మాధవి, టి చుక్కమ్మ, అధికార పార్టీ వారి మాయ మాటలు నమ్మి సోమవారం నాడు అధికార పార్టీలో చేరారు. మంగళవారం మనసు మార్చుకున్న వారు యామర్తి బోస్, పేరం సైదేశ్వర రావు, గడ్డం రాంబాబు ఆధ్వర్యంలో నిహార్ బాబు సమక్షంలో తిరిగి తెలుగుదేశం పార్టీలోచేరారు. పార్టీలో చేరిన వారికి నిహార్ బాబు పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం లో మహిళా ప్రభంజనం

### మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం లో దూసుకుపోతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సతీమణి శీరిష

**రెడ్డిగూడెం ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత రెండు రోజులు గా



రెడ్డిగూడెం పట్టణం లో వసంత శీరిష మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగిస్తున్నారు.ఇంటింటికి వెళ్ళి మహిళలను కలిసి ఓట్లును అభ్యర్థిస్తూ సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి ఎమ్మెల్యే గా వసంత కృష్ణ ప్రసాదు ని యంపి గా కేశినేని శివనాథ్ని గెలిపించాలని కోరుతూ మహిళలు ప్రచారం నిర్వహిస్తున్నారు.ఉపాధి పనులు చేస్తున్న మహిళలను కలిసి వారి ఓట్లును అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు.

## డిఎన్ఆర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తున్న కోడలు దూలం అనుపమ.



**కలిదిండి ఏప్రిల్ 30 (వార్తా ప్రభ)** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పెద కోడలు దూలం అనుపమ కలిదిండి మండలం, పోతుమర్రు పంచాయతీ పరిధి లోని వైసీపీ శ్రేణులతో కలిసి ఈ రోజు ఉదయం ఇంటింటి ప్రచారానికి పర్యటిస్తూ,ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని.. జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో వైస్సార్సీపీ ప్రచారం

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 : (వార్తా ప్రభ ప్రతినిధి )**వైఎస్ఆర్సిపి



సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,ఎంపీ అభ్యర్థి కేశినేని నాని గెలుపు కోసం వెలంపల్లి సోదరుడి సతీమణి శ్రీ లక్ష్మి,కేశినేని నాని సతీమణి కేశినేని పావని తదితర కుటుంబ సభ్యులు 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి స్థానిక వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావు,కేశినేని నాని ని ఆదరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.జగనన్న నిలబెట్టిన మన అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుని,కేశినేని నాని నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వెలంపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు

## విజయవాడ ఎమ్ పి అభ్యర్థి కేశినేని నాని





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 41వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఎండీ.ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకి ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ తో కలిసి పాల్గొన్న విజయవాడ వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ కేశినేని శ్రీనివాన్(నాని)ఈ సందర్భంగా కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ....అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు.ఇచ్చిన హామీలు కంటే ఎక్కువగా అభివృద్ధి సంక్షేమం అందిస్తున్నటువంటి వ్యక్తి.ప్రజా పాలకుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డని అన్నారు.ప్రజలకు మంచి చేసే విషయంలో ఫెయిల్ అయినటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడనిఇవాళ మళ్లీ కూటమిలో భాగంగా అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.ఆసిఫ్ మాట్లాడుతూ.ప్రజలు జగన్ పక్షానే ఉన్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కూటమిలో బీజేపీ కమలం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక బ్యాంకు దొంగ, ప్రజా సొమ్మును కాజేసి పోటీ చేస్తున్నటువంటి వ్యక్తి సుజన చౌదరనిసుజన చౌదరి గురువు చంద్రబాబు నాయుడు.సుద్దపూస సుజనా చౌదరని విమర్శలు గుప్పించారు.ఇక్కడ. నేను అతి సామాన్యుడిని.వైయస్సార్ కార్యకర్తని అయినటువంటి అసిఫ్ పై పోటీకి దిగాడు.అమరావతిని సింగపూర్ చేస్తా అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.ఇక్కడ ఉన్న కొండలన్నీ తీసేసి పేదవాళ్లందరినీ బయటికి పంపించి పశ్చిమని.సింగపూర్ చేస్తాను అని తన గురువు చంద్రబాబు బాటలోనే కథలు చెప్తున్నా వ్యక్తి సుజన అన్నారు.పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సుజన చౌదరికి బుద్ధి చెప్పి నన్ను అసిఫ్ భాయ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని తెలియజేశారు.అలాగే రాష్ట్రంలో 175/175 స్థానాలు గెలవబోతున్నం మని ఆసిఫ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ జమల పూర్ణమ్మ దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, జిల్లావక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిదీన్, కార్పొరేటర్లు అర్షద్, ఆంజనేయ రెడ్డి, కోటిరెడ్డి,చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి జీఎంసీ భాష,ఎస్సీ నగర అధ్యక్షులు భూదాల శీను,అబ్దుల్ వహాబ్,బత్తుల పాండు, భాషి,డివిజన్ నాయకులు కరిముల్లా, ఇస్మాయిల్,అజిత్, రాజు,ఆనంద్,కలీం, గౌస్, రెహమాన్,ఇషాక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళితులను వేధిస్తున్న వైసీపీని భూస్థాపితం చేయండి

## ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవులు పిలుపు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దళితుల పట్ల చిన్నచూపు చేస్తూ గత ఐదేళ్లలో 28 మంది దళిత బిడ్డలను హత్య చేయించిన వైసీపీ పార్టీని భూస్థాపితం చేయాలని రాష్ట్ర ప్రజలకు ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు పిలుపునిచ్చారు. విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల పట్ల సీఎం జగన్ అమానుషంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో 28మంది దళిత బిడ్డలు హత్యకు గురయ్యారని అన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ ఆనంతబాబును అందలం ఎక్కించడమే కాకుండా అతని భార్యకు రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జగన్ మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు . దళితులకు శిరోమండలం కేసులో శిక్ష పడ్డ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి జగన్ ప్రోత్సహించడం దారుణమని విమర్శించారు.అలాగే 72 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దోచుకున్న జగన్ దళితులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఏపీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు, బహుజన ప్రజా సంఘాలకు, ప్రజాస్వామిక వాదులకు నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు సమావేశంలో మాట్లాడారు .ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి గుర్రం రామారావు, విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల, జయ బాబు ,ధనలక్ష్మి, కే .సాయి కుమారి, పి, ఆంజనేయులు, ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ కోఆర్డినేటర్ పి. రాజారావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎల్. శంకర్, నల్లపు జాలరావు ,పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** : నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన టీ. అక్షర, యం. భరత్ సాయిలు ఇద్దరు 10 గ్రేడ్ పాయింట్లు సాధించగా, సుమంత్, సాయి సేవితలు 9.7 గ్రేట్ సాధించగా పి .సాహితీ, సిహెచ్. జస్వంత్ 9.5 గ్రేడ్ సాధించారు అదేవిధంగా అక్షయ్ కుమార్ 9.3, పూర్ణేష్ సాయి 9.2, పి. యశ్వంత్, బి. నేహా దీపికలు 9.0 గ్రేడ్ సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేఎం ప్రతాప్ మాట్లాడుతూ.. తమ అధ్యాపకుల కృషి, విద్యార్థులు పట్టుదలతో చదవడంతో 100 శాతం ఉత్తీర్ణత సాధ్యమైందని అన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిలుకూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు.

# ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి పక్కా లోకల్

**30వేలు మెజారిటీ గ్యారంటీ**

**ప్రజల మనసులను సుజనా గెలుచుకున్నారు**

**ఓటమి భయంతోనే వైసీపీ నేతల దుష్ప్రచారం**

**జాగ్రత్తగా మాట్లాడాని పోతిన మహేష్ కు నగరాల నేతల వార్నింగ్**

**వైసీపీ నేతలకు పశ్చిమ బీజేపీ నేతల కౌంటర్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడకు సుజనా చౌదరి పక్కా లోకల్ అని, 30వేల ఓట్ల మెజారిటీతో పశ్చిమలో ఎన్డీఏ గెలుపు ఖాయమని పశ్చిమ బీజేపీ నేతలు జోస్యం చెప్పారు. వైసీపీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. ఓటమి భయంతోనే వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. పోతిన మహేష్ వైసీపీ నుంచి ప్యాకేజీ తీసుకుని ఎన్డీఏకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నా, ఎవరూ నమ్మే స్థితిలో లేరని బీజేపీ నేతలు అన్నారు. సుజనా చౌదరి నాన్ లోకల్ అని జరుగుతున్న ప్రచారాన్ని బీజేపీ నాయకులు ఖండించారు. భవానీపురం బీజేపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేతలు పైలా సోమినాయుడు, పోతిన వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. సుజనా చౌదరి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అడ్డూరి శ్రీరామ్ జోస్యం చెప్పారు. ప్రలోభాలకు నగరాలు లొంగుతున్నారన్న ఆరోపణలను శ్రీరామ్ తీవ్రంగా ఖండించారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైసీపీ నేతలను శ్రీరామ్ హెచ్చరించారు. సుజనా ఇప్పటికే ప్రజల మనసు గెలుచుకున్నారన్నారు. సుజనా పక్కా లోకల్ అని పైలా సోమినాయుడు అన్నారు. సుజనా స్వగ్రామం విజయవాడకు కూతవేటు దూరంలోనే ఉందని, ఆయన తండ్రి విజయవాడ పాల ప్రాజెక్ట్ లో ఇంజనీర్ గా పనిచేశారని, సుజనా కుటుంబాలు విజయవాడ లోనే ఉన్నాయని పైలా గుర్తు చేశారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ కు రాజకీయ అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సోమినాయుడు అన్నారు. విజన్ ఉన్న నాయకుడు సుజనా అని, అందుకే తాము ఆయనకు మద్దతు పలికామని చెప్పారు. పోతిన మహేష్ మాటలను ఎవరూ పట్టించుకోరని, ఆయన మాటలకు విలువలేదని వెంకటేశ్వరరావు దుయ్యబట్టారు. ఈ సమావేశంలో పోతిన బేస్ కంఠేశ్వరుడు, రాంపిల్ల శ్రీను, బెవర శ్రీను, పీసా కుట్టి పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాలో పెన్షన్ సొమ్ము ఆమ్ ఫట్??

## పెన్షన్ లబ్ధిదారులకు వరమా? శాపమా?



**మచిలీపట్నం ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగళవారం ఎన్నికల సమయంలో వృద్ధులకు,వితంతు మహిళలకు, వికలాంగులకు పించన్ పంపిణీ విషయం లో ఎన్నికల నియమావళి సందర్భంగా ఎన్నికల సంఘం వాలంటీర్లతో పంపిణీ చేయించవద్దని కొన్ని మార్గదర్శకాలు రాష్ట్రానికి పంపించారు. రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు క్రిందటి నెల నుండి వాలంటరీలతో కాకుండా సచివాలయం ఉద్యోగులు పించన్ పంపిణీ చేశారు. అధికారులు ఇంకో అడుగు ముందుకు వేసి మే నెల పించన్ లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతా లో జామచేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.పించన్ బ్యాంక్ ఖాతాలో జమ చేయటం తీవ్రంగా విమర్శిస్తున్నారు సీనియర్ సిటిజన్ లు.బ్యాంక్ లో అకౌంట్ ఉన్న వారు ప్రతి నెల కొంత మొత్తం లో యావరేజ్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయవలసి ఉండగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కొంతమంది మినిమం బాలన్స్ కూడా మెయింటెనెన్స్ చేయకపోవడంతో పింఛన్ లబ్ధిదారుల ఖాతాలో మైనస్ బ్యాలెన్స్ లో ఉన్నది. మరి కొంతమందికి ఆధార్ లింకుతో ఉన్న బ్యాంక్ అకౌంటు ఎన్ పి ఏ లో కూడా ఉన్నాయి. పింఛన్ డబ్బు జామ అవ్వగానే మైనస్ బాలన్స్ బ్యాంక్ అధికారులు కట్ చేసుకుంటారని, ఎన్ పి ఏ లో ఉన్న ఎకౌంటు మళ్లీ యాక్టివేషన్ చేయించుకున్నంతవరకు డబ్బులు రావు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఇచ్చే 3000 రూపాయల పెన్షన్ లో కొంత మొత్తం లో మైనస్ బ్యాలెన్స్ బ్యాంక్ అధికారులు కట్ చేసుకుంటే తమకు వచ్చే పెన్షన్ లబ్ధిదారులకు రోజువారి అవసరాలు గడవటం చాలా కష్టంగా ఉంటుందని వాపోతున్నారు. పింఛన్ లబ్ధిదారులలో అవ్వలు, తాతలు కొంతమంది నిరక్షరాశులు అవటంతో చాలామంది తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉండాలో ఎంత బ్యాలెన్స్ ఉంటుందో కూడా సరిగా అర్థం కాని పరిస్థితి . మినిమం బాలన్స్ మెయింటినెన్స్ లేకుండా లబ్ధిదారులకు పెన్షన్ డ్రా చేసుకునే అవకాశం ఉండదని అదేవిధంగా మైనస్ బ్యాలెన్స్ లో ఉన్న అకౌంట్ కచ్చితంగా బ్యాంక్ అధికారులు తమకు రావాల్సిన డబ్బును కట్ చేసుకుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవ్వ ,తాతలకు ,వృద్ధులకు , వితంతులకు, వికలాంగులకు పింఛన్ సొమ్మును వారి ఖాతాలో జమ చే బ్యాంకు వారికి మేలు చేకూరుస్తున్నారు తప్ప తమకు ఎటువంటి మేలు జరగదని పైగా బ్యాంకు లో వేసిన పెన్షన్ సొమ్మును డ్రా చేసుకోవడం కోసం తీవ్రమైన ఎండలో బ్యాంకు చుట్టూ తిరుగుతూ పడిగాపులు పడాలని భయపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంకు ఖాతాలో మైనస్ బ్యాలెన్స్ ఉన్న ఖాతాలను, ఎన్ పి ఏ లో ఉన్న ఖాతాలను పరిశీలించి పింఛన్ సొమ్మును నేరుగా ఖాతాలో జమ చేయకుండా తమ చేతికి ఇవ్వాలని లేకపోతే సచివాలయం అధికారులు చేత పంపిణీ చేయవలసిందిగా కోరుకుంటున్నారు.

# కామినేని ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమిలో చేరిన వైసిపి జిల్లా నాయకురాలు

- బీసీ మహిళను అని చూడకుండా డిఎన్ఆర్ డిఎన్ఆర్ కొడుకులు ఇబ్బందులకు గురి చేశారు.టి.శారద
- సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన ఆర్థిక నేరస్థుడు జగన్,కామినేని
- వైస్సార్సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి తిరువిధుల శారద
- ఎన్డీఏ కూటమిలో చేరడం సంతోషంగా వుంది
- కైకలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్



**ముదినేపల్లి ఏప్రిల్ 30 (వార్తా ప్రభ)** ఈ ఉదయం కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో ముదినేపల్లి మండలంలోని శ్రీహరిపురం గ్రామ, వైసిపి జిల్లా నాయకురాలు తిరువిధుల శారదా ఎన్డీఏ కూటమిలో చేరారు,వారితో పాటు వారి అనుచరులతో కలిసి శ్రీనివాస్ నాయకత్వంలోకి రావడం చాలా సంతోషం అని శారదా అన్నారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సొంత కుటుంబం సభ్యులను మోసం చేసిన ఏకైక వ్యక్తి ఈ ఆర్థిక నేరస్తుడు జగన్ మాత్రమే అని,తన విజయం కోసం ఆంధ్రప్రదేశ్ మొత్తం పాదయాత్ర చేసిన సొంత చెల్లిని మోసం చేసాడు అని, అదేవిదంగా సొంత బాబాయ్ ని హత్య చేసిన వాడికి మద్దతుగా ఉండి రాష్ట్రంలో పరిపాలన చేతకాక, పరదల మధ్య తిరుగుతున్నా ఈ చేతకాని ముఖ్యమంత్రిని ప్రజలు త్వరలోనే మళ్ళీ జైలుకు పంపుతారు అన్నారు. ఇక మన నియోజకవర్గంలో వున్నా శాసనసభ్యులు పార్టీలోనే ఎవరు ఏదగకుండా తను తన కొడుకులు మాత్రమే బాగుపడాలి అని, నియోజకవర్గంలో ఎవరైనా వాళ్ళ క్రింద కిలు బొమ్మలా ఉండాలి అని పెత్తనం చేస్తాడు, ఈ రోజు నియోజకవర్గంలో ఒక్క సీనియర్ నాయకురాలు సోదరి శారదా అనేక ఇబ్బందులు గురి చేసి, బీసీ మహిళా అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పిన ఏకైక ప్రజాప్రతినిధి ఈ దూలం నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఎవరిని కూడా వదలకుండా రాజకీయంగా ఎదుగుతువున్న ప్రతి సామాన్య కార్యకర్తని కూడా రాజకీయంగా, ఆర్థికంగా, ఇబ్బందులు గురి చేసి, నేను నా కొడుకులు మాత్రమే బాగుపడాలి అనే ఏకైక ధోరణితో వున్నా ఈ ఎమ్మెల్యేని నియోజకవర్గంలోని ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపిస్తారని,నియోజకవర్గంలో ఏ కార్యకర్త ఇబ్బంది వచ్చిన తక్షణమే అక్కడ వుంటాను.అని, పార్టీలకు, కులామతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ప్రజా సేవ చేస్తాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మద్య నిషేధం వెంటనే అమలు చేయాలి

## ముందుగా ఎన్నికల అయ్యేవరకైనా సంపూర్ణ మద్య పాన నిషేధం అమలు చెయ్యాలి

## కళ్ళకు గంతలతో గాంధీ నాగరాజన్ నిరాహార దీక్ష

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో మద్య నిషేధం వెంటనే అమలు చేస్తేనే ఎన్నికల్లో 100% పోలింగ్ జరుగుతుందని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ చెప్పారు. మంగళవారం ఊర్మిళా నగర్ లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన 30వ తేదీని పురస్కరించుకొని దానికి నిరసనగా కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు గాంధీ నాగరాజన్ నిరాహార నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటినుండే దేశవ్యాప్తంగా, అలాగే రాష్ట్రంలోనూ మద్య నిషేధాన్ని అమలు చేయాలని తాను ఎన్నికలు కమిషన్కు గతంలో లేఖ రాయడం జరిగిందనీ అన్నారు. అయితే తన సూచనను పరిగణన లోకి తీసుకోపోవడం దారుణమని అన్నారు. కేవలం పోలింగ్ తేదీకి ముందు వెనక రోజుల్లో మద్య నిషేధాన్ని అమలు చేయడం వల్ల ఆశించిన ఫలితం రాదని అన్నారు. మద్యపానం వల్ల దేశంలో కోట్లాది కుటుంబాలు నాశనం అవుతున్నాయని గాంధీ నాగరాజన్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలకు నో కండీషన్స్..

## అర్హులందరికీ సంక్షేమం ఖచ్చితంగా అందుతుంది

## టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 45వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరి కి ఎన్డీయే అభ్యర్థులకి బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం సమక్షంలోడివిజన్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన చిన్ని, సుజనా చౌదరి లు వైసీపీ పాలనపై ధ్వజమెత్తారు.జగన్ లాగ ముందొక మాట...గెలిచిన తర్వాత మాట మార్చటం తెలుగుదేశం పార్టీకి, నాయకులకి అలవాటు లేదు. జగన్ సంక్షేమ పథకాలు ఇస్తానని చెప్పి..గెలిచిన తర్వాత కరెంట్ బిల్లు ఎక్కువ రాకుడదు. ద్విచక్ర వాహనం వుండకూడదు..వుంటే సంక్షేమ పథకాలు రావంటూ కండీషన్స్ పెట్టాడు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలకు ఎలాంటి కండీషన్స్ వుండమని...అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమం అందజేస్తామి బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చెప్పారు. ఎన్నికల ప్రచారం కంటే ముందు కబేళా సెంటర్ నందు 45వ డివిజన్ పార్టీ ఎన్నికల ప్రధాన కార్యాలయాన్నిమంగళవారం కేశినేని శివనాథ్, సుజనా చౌదరి కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ కేబేళా సెంటర్, సితార రోడ్ లో కేశినేని శివనాథ్, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి తో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం సితార సెంటర్ నుంచి మొదలై రాజాగారి ప్లాట్స్, జోజినగర్, రోటరీ నగర్, కొండమూల చనుమోలు వెంకట్రావు పై ఓవర్ కింద ప్రాంతం వరకు సాగింది. ఈ ప్రచారంలో భాగంగా కబేళా సెంటర్ లోని కళ్యాణ్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లటంతోపాటు, మొయిన్ రోడ్ పై వున్న షాపులకి కూడా వెళ్లి రెండు ఓట్లలో ఒక ఓటు కమలం గుర్తుపై, ఇంకో ఓటు సైకిల్ గుర్తుపై వేసి తమని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టో ఆపార్టీ కార్యకర్తలకే నీరసం తెప్పించిందన్నారు. జగన్ దృష్టి అంతా మూడు రాజధానులపైనే వుందనే విషయం ప్రజలందరికీ అర్థమైపోయిందని...అందుకే ఈసారి ఎన్డీయే అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. మరో పదిహేను రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రజల తీర్పు ఇప్పటికే అర్థమైపోయింది. జగన్ ఇప్పటికీ తన ధోరణి మార్చుకోలేదు. ఓట్లు చీల్చేందుకు కొత్త పన్నాగాలు పన్నుతున్నాడు. జగన్ ఎన్ని కుయుక్తులతో వచ్చినా ప్రజలు అవగాహనతో వున్నారు. జగన్ ఆటలు ప్రజలు ముందు సాగవన్నారు. ప్రజలందరూ చంద్రబాబు రావాలి. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలి. సంక్షేమం కావాలి. అమరావతి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విజయవాడ పశ్చిమ నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేస్తున్నామని, ఇందులో పొందుపరిచిన హామీలన్నీ నూటికి నూరు శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయని, చాలా ఘోరమైన పరిస్థితుల్లో ఉన్న పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, అలాగే మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పెరం సత్యనారాయణ, మాజీ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ దేవర కొండ చక్రవర్తి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, రాష్ట్ర తెలుగు మహిళ సంఘం కార్యదర్శి తుపాకుల రవణమ్మ, డివిజన్ పార్టీ సెక్రటరీ సుభానీ, వైస్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, బూత్ కమిటీ సభ్యులు మనోహర్, వీరారెడ్డి, జనసేనపార్టీ డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మీ, జనసేన పార్టీ సీటి జనరల్ సెక్రటరీ లింగం శివ, బిజెపి నాయకులు పైలా సోమినాయుడు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు చల్లా రమాదేవిలతో పాటు బిజెపి,టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్ దారులకు శుభవార్త చెప్పిన కూటమి



**జగ్గయ్యపేట ఏప్రిల్ 30 (వార్తప్రభ)** రాష్టం లో ఎన్నికల వేల టీడీపీ బీజేపీ జనసేన కూటమి పించన్ దారులకు శుభవార్త చెప్పింది. మే 13 న జరిగే ఎన్నికల లో తమ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అధికారంలోకి రాగానే వృద్ధాప్య, వితంతు పింఛన్లను ఒకేసారి నాలుగు వేలు (4000)ఇస్తామని, ప్రస్తుతం ఉన్న వికలాంగుల పింఛన్లు 3000 ఒకేసారి డబల్ చేసి 6000 ఇస్తామని. అవి కూడా వాలంటీర్ల ద్వారా ఇంటి వద్ద ఇస్తామని తమ ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరిచింది. కానీ ప్రస్తుతం ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 3000 ఉన్న పింఛన్లు 2028లో 250 రూపాయలు, 2029లో 250 రూపాయలు పెంచి మరల ఎలక్షన్ సమయానికి 3500 వరకు పెంచుకుంటూ పోతామని మేనిఫెస్టోలో పొందు పరిచింది. దీనిపై పించన్ దారులు స్పందిస్తూ పింఛన్లు భారీగా పెంచి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న కూటమికే తమ మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నారు.

# కఠిన సత్యం వింటారా...

## సమానంగా ఉంటే చేతి వేళ్ళు పట్టునిస్తాయా?

కాలం విలువ వెలకట్టలేనిది. అందుకే వేసవి కాలం సద్వినియోగం చేసుకునే భాగ్యం ప్రసాదించమని సింగరాయపాలెం లోని ప్రసిద్ధ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సందర్శించి స్వాతి నక్షత్రంలో పుట్టిన ఆ నరసింహస్వామి అర్చన జరిపించుకుని వేసవి సెలవులను ప్రారంభించాం. నా ఆత్మీయ కుటుంబ మిత్రులు ఆర్వీయల్ నరసింహారావు దంపతులతో కలిసి. అనంతరం అక్కడి సింగరాయపాలెం లోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య దర్శనం చేసుకుని నేరుగా వడాలి (చిన పూరి) వచ్చి జగన్నాథస్వామి ఆలయంలో వాలిపోయాం. స్వామి కరుణించి ఆలస్యమైనా కూడా ఆదరించి దర్శనమిచ్చారు. ఆయన మా ఇలవేల్పు. అంతే కాకుండా అరుదైన గ్రామ దేవత అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఈరోజు అనగాని వంశస్థులు వడాలిలో జరుపుకుంటున్నారు. అనుకోకుండా ఆ కార్యక్రమానికి హాజరవమని ఆహ్వానం అందింది. అక్కడికి వెంటనే బయలుదేరి వెళ్ళడం.. మా కుటుంబపు ఆత్మీయ వేద పండితులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఆగమశాస్త్ర పండిత అవార్డు అందుకున్న శ్రీ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారు అంకమ్మ తల్లి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేస్తున్న కీలక సమయానికి మేము అక్కడ నిలవడం మా అదృష్టం. అమ్మ తొలి నేత్ర దర్శనం గోమాత తర్వాత మాకే దక్కింది. సరిగ్గా ఆ సమయానికే ఆ గ్రామ దేవత అంకమ్మ తల్లి మమ్మల్ని ఎలా అక్కడికి రప్పించుకుంది. ఎందుకు కడుపునిండా భోజనం పెట్టి పంపించింది. అందుకే కాలం సద్వినియోగం చేసుకోవాలి అనే తపన. ఇక గ్రామదేవత ఆలయ ప్రతిష్ట అంత సులభంగా దొరకదు. జన్మలో అలాంటి అవకాశం మళ్ళీ రాదు. ఒక గ్రామదేవత ఆలయం వెలిసిందంటే కొన్ని తరాల పాటు తరించి పోతాయి. మనం ప్రధాన దేవతలను మాత్రమే పూజిస్తుంటాం. కానీ నిజానికి మనలను నిరంతరం రక్షిస్తూ గ్రామంలో ప్రజలందరినీ ఆరోగ్య భాగ్యాలతో కాపాడే తల్లి గ్రామ దేవత. గంగానమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ, అంకమ్మ, కొండాలమ్మ మొదలైన నూరుగురు అక్కాచెల్లెళ్ళు ఉంటారు... వాళ్ళ ఏకైక సోదరుడు పోతురాజు. మనది వేద సంస్కృతి. నాకు అర్థమైనంతలో ఒక అద్వితీయమైన స్థానాన్ని ఈ గ్రామదేవతలకు ఇచ్చి ప్రజలను సర్వకాల సర్వావస్థలలో స్థానికంగా ఉండి రక్షించే ఏర్పాటు జరిగింది. ఈ గ్రామ దేవతలు దయామూర్తులు. తమను అంటిపెట్టుకుని ఉన్న గ్రామంలో రాత్రి వేళల్లో సంచారం చేయడం నానుడి. అంటువ్యాధులు ప్రభలకుండా, బాల గ్రహాలు, నేల గ్రహాలు ఇత్యాది దుష్ట శక్తులు పిల్లలను పెద్దలను పట్టి పీడించకుండా సాధారణ జనులకు అండగా నిలిచి తమ ఉగ్ర శక్తితో గ్రామాన్ని అక్కడి పశుపక్ష్యాదులను సైతం కాపాడే తల్లులు ఈ గ్రామ దేవతలు. అలాగే ఈ ఆలయాలలో పూజారి వ్యవస్థ కూడా ఉంది. వారు నిమ్న జాతులు, శూద్రులే. ఇందులో కఠిన సత్యాలు చాలా ఉన్నాయి. మన హైందవ సంస్కృతిలో మనం గుర్తించలేని మరో ముఖ్యమైన వ్యవస్థ ఇక్కడ నడుస్తుంది. ఈ వ్యవస్థ ప్రధాన దేవతలకు గ్రామదేవతలకు అనుసంధానం చేసే వ్యవస్థ. ఈ వందమంది అక్కాచెల్లెళ్ళు గా పిలుచుకునే గ్రామ దేవతలకు అధినేత శీతలాంబ తల్లి. ఈ శీతలాంబ తల్లే సమస్త దేవతలకు ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్. ఈమె కృపతోనే విశ్వంలో ఆరోగ్య వ్యవస్థ నడుస్తుంది. ఈమె పూర్తిగా నగ్నంగా ఉండి చీపురు కట్ట వాహనంగా చేసుకుని ప్రయాణిస్తుంది. ఈమె పేరుతో ఏకంగా శీతలాష్టకం ఉంటుంది. సామాన్యులకు అందుబాటులో కనిపించని ఈ శీతలాష్టకం వేదవిదులు సైతం పఠిస్తారు. ఎంతటి మహామహులైనా, ఋషులైనా జ్వరాది విష రోగాలకు శీతలాంబను సేవించవలసిందే. పెరుగన్నం ఆమెకు నివేదన చేస్తారు. ఈ సంప్రదాయాన్ని సిద్ధులు, యోగులు కూడా తప్పక పాటిస్తారు. కృష్ణా జిల్లాలో శ్రీకాకుళం లోని ఆంధ్ర మహా విష్ణువు ఆలయం వెనుక ఓ ఆంజనేయ స్వామి దేవాలయం ఉంటుంది. ఆ ఆలయంలో స్వామివారికి వెనకాల శీతలాంబ యంత్రం ప్రతిష్ట చేసి ఉంటుంది. దివిసీమ ఉప్పెన వచ్చి శవాల గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన సందర్భంలో ఎవరూ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయారు. మనుషులు, పశువులు, పక్షులు, జంతువుల కుళ్ళిన కళేబరాలుతో అంటువ్యాధులు ప్రభలుతుంటే ఉన్న ప్రజలను రక్షించుకోవడానికి ఏకైక దైవ రక్షణ శీతలాంబను సేవించవలసిందే అని వేదమూర్తులు చెప్పి ఈ గ్రామంలో శీతలాంబ యంత్రం ప్రతిష్ఠించారు. అప్పుడు గానీ అంటువ్యాధులు అదుపులోకి రాలేదు. అంతా ఊపిరి పీల్చుకున్నారు. మన కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థను అర్థం చేసుకోవడంలో మనం అపోహలకు గురైపోయాం. సమానంగా ఉంటే చేతివేళ్ళు పట్టునిస్తాయా? చూసుకోండి. అవి ఎగుడుదిగుడుగా ఉన్నాయి కనుకనే పిడికిలి బిగుస్తుంది. బ్రాహ్మణులు, వేద పారాయణాలు, నిత్యాగ్నిహోత్రాలు, జపతపాలు, యజ్ఞ యాగాది క్రతువులు అడుగడుగునా మడి ఆచారం పాటించాలి. ఉదాహరణకు యజ్ఞంలో సమస్తం చేస్తేనే బ్రాహ్మణ వర్ణానికి ఫలితం. కానీ శూద్రుడు ఓ కట్టెలు మోపునో, ఓ గోవు పాలు తీసి అందిస్తేనో అదే యజ్ఞ ఫలితం దక్కుతుంది. క్షత్రియులు ధనాన్ని, వైశ్యులు సరుకుల సరఫరా చేస్తేనే వారి ఫలితం. విష్ణు సహస్ర నామ ఉత్తర పీఠిక లో ఫలితం చెప్తూ శూద్రులు సుఖం పొందుతారు అని స్పష్టం గా చెబుతారు. ఇలా సులువుగా ఫలితం పొందే వ్యవస్థ మనకు నేడు కలగాపులగం అయి అనుమానం పాలైంది.కొందరు కావాలనే ఈ వ్యవస్థలను పనిగట్టుకుని చెడు అంటగట్టి.. తమ దుష్ట ఆధిపత్యం కోసం దారి తప్పడం నేడు వారి పీకలకే చుట్టుకుంటోంది. కుల వ్యవస్థలో ప్రతీ కులానికి దేని ప్రాధాన్యత దానికి సుస్పష్టంగా ఉంది. ఒక కుల ప్రస్తావనకు మన్నిస్తే స్పష్టం గా అర్థమయ్యేలా వివరిస్తాను. ఎందుకంటే గ్రామ దేవతల పూజలలో వీరే ఎక్కువ పూజారులు. ఉదాహరణకు దేవతలందరికీ ఆరోగ్య శాఖ మంత్రి శీతలాంబ అంశతో పుట్టిన జాతి రజకులు లేక చాకలి. వీళ్ళు ప్రపంచమంతా ఉన్నారు. వీరు దుస్తులు పరిశుభ్రత కు సంబంధించిన జాతి. ఈ జాతి దుస్తులు పరిశుభ్రత చేయకుంటే మానవజాతి వస్త్రాలు ధరించడంలో తీరని సమస్యలు ఉంటాయి. రోగులు, చిన్న పిల్లలు, వృద్ధులు తమ దుస్తులలోనే మలమూత్ర విసర్జన చేస్తారు. వాటిని వారి కుటుంబ సభ్యులే ఈసడించుకుంటారు. వారు శుభ్రం చేసుకోలేరు. ప్రతిరోజూ నూతన వస్త్రాలు చక్రవర్తులు కూడా ధరించలేరు. అన్ని వస్త్రాలను చేనేత కార్మికులు కూడా నేయలేరు. రోజూ వచ్చే మురికి వస్త్రాలతో గ్రామాలు కంపుకొడతాయి. కాలుష్యం, రోగాలతో ప్రజలు ఊళ్ళు వదిలిపోవాలి. ఈ ప్రమాదం నుండి తప్పించి ప్రజలకు చలువ చేసిన వస్త్రాలను నిత్యనూతనంగా మార్చి అందించే చాకలి లేక రజకుల రుణం అంతాయింతా కాదు. ఇక ఈ రజకులు సాక్షాత్తూ ఆ శీతలాంబ సంతానం. శీతలాంబ నగ్న శరీరాన్ని పోలి చెఱువులు, నదులు, కాల్వలలో ఊరికి దూరంగా వెళ్లి దుస్తులు ఉతికే రజకులను చూస్తే వాళ్ళు ఒంటిపై ఏక వస్త్రం కప్పుకుని నీటిలో నానుతూ దాదాపు నగ్నంగా ఉంటారు. శీతలాంబ సంతానంగా అంటువ్యాధులు పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు వస్తే పెరుగన్నం దిష్టి తీసి ప్రత్యేకంగా ఈ రజకులకే పిలిచి సమర్పిస్తారు. మనిషి చావు పుట్టుక, పెళ్ళిళ్ళలో రజకుల పాత్ర లేనిదే తంతు గడవదు. అందుకే ఇంటి చాకలి ఉండాలి అంటారు. మొదటి పిండి వంటలు, ధాన్యం, మిరాశీ వీరికే చెల్లించాలి.కానీ సమాజం ఈ చాకలి కులాన్ని హీనంగా మాట్లాడడం మనమంతా చూస్తుంటాం. వాళ్ళ సేవలు కావాలి. కానీ వారిని సినిమాల్లో సెక్స్ సింబల్స్ గా, చాకలి ఆడవాళ్ళని ఎగతాళిగా ఆట పట్టించే పాటలు రాసుకుంటూ పోతున్నాం. నిజం చెప్పాలంటే ఈ దేశంలోనే కాదు ప్రపంచమంతా ఉన్న జాతి వాషర్ మెన్ గా పిలిచే చాకలి జాతి. వీరి ప్రత్యేకత ఏమిటంటే ప్రపంచంలోనే అన్ని జాతులు స్త్రీని అణగదొక్కుతుంటే ఈ జాతి ఒక్కటే ప్రపంచంలో స్త్రీ స్వాతంత్ర్యం, స్త్రీకి స్వేచ్ఛ నిచ్చి వారికి అగ్రతాంబూలం ఇచ్చిన తొలి జాతి. స్త్రీ ని ఉపాధి మార్గంలోకి ప్రోత్సాహించిన ఈ జాతి విప్లవాత్మక నిర్ణయాన్ని గుర్తించలేక విఫలమయ్యాం. దుస్తులు శుభ్రం చేయడానికి చౌడు మట్టి పనికి వస్తుంది అని ప్రపంచానికి కనిపెట్టి చెప్పిన తొలి శాస్త్రవేత్తలు రజకులు అనేది మరిచిపోయాం.

చాకలి జాతి విలువను చాటుతూ ఎవరో అన్న నానుడి

"చదువుకున్న వాడికన్నా చాకలోడు మేలు".

ఈ మాటలో చాలా లోతైన అర్థం ఉంది. ఎంత చదువుకున్నా స్త్రీని అధమంగా చూడటం నేటికీ ఉంది. అందుకే ఏ జాతి, ఏ కులం, ఏ మతం కూడా చాకలి జాతిని చూసి స్త్రీ ని గౌరవించడం నేర్చుకోండిరా అని చెప్పారు. అలాగే రామాయణం లో రాముడు చాకలి వాడు నిందించాడని సీతమ్మను అడవులకు పంపాడు అని రామాయణంలో కథ చెబుతారు. అది నిజమే అనుకుందాం. మిగిలిన ఏ జాతి, ఏ కులం ఆ నింద వేసినా రాముడు లెక్క చేసేవాడు కాదేమో... స్త్రీ ని గౌరవించడంలో, స్త్రీ కి స్వాతంత్ర్యం ఇవ్వడంలో ప్రపంచంలోనే ముందున్న బలమైన జాతి చాకలి జాతి. ఆ జాతి అన్నది అంటే అది శిరోధార్యం అని రాముడే విశ్వసించిన చాకలి కులాన్ని ఇక ఎవరూ ఏమీ కామెంట్ చేయలేరు కనుకే చదువుకున్న వాడి కన్నా చాకలి మేలు అయ్యాడు. అంతే కాదు వందలాది దుస్తులులో ఎవరి దుస్తులు ఎవో జ్ఞాపకం ఉంచుకుని సర్ది ఇచ్చే తెలివితేటలు వారికే సొంతం. అందుకే మళ్లీ చదువుకున్న వాడికన్నా చాకలి మేలు. శుభానికి అశుభానికి అతీతమైన చలువ జాతి అని వీళ్ళకు ఏ మైలు అంటదని అంటారు. అందుకే వీళ్ళ చేతనే బంధువులకు కబురు వినిపించటం మిగిలిన కులాలకు ఆనవాయితీ. అంతే కాదు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఈ జాతి అని నానుడి. జమిందారులైనా చక్రవర్తులైనా వీరికి అంతఃపుర ప్రవేశానికి, తమ స్త్రీలను కలుసుకోవడానికి, ఆంతరంగిక మందిరాలలోకి సైతం వీరి ప్రవేశానికి ఆటంకపరచరు. వీరికి సమాజమే రుణపడి ఉంది. ఎందుకంటే.. ఒకసారి వస్త్రాలు నేస్తే... వందసార్లు వీరు వాటికి ప్రాణం పోస్తారు. రీజనరేటర్స్ మరియు హెల్త్ జనరేటర్స్. మంచి కన్నా చులకన భావంతో రజకులను విమర్శించేవారు రాముడి కన్నా గొప్ప వారు కాదు కదా. మనలో మంచి గుణం ఉంటే ఎదుటి వారి లోని మంచి కనిపిస్తుంది. మనలో తేడా ఉంటే చూపు చిన్న పోతుంది. యద్భావం తద్భవతి. గౌరవనీయులైన రజకులకు నమస్కారం. ఇలాగే మనం ప్రతి కులానికి ఉన్న ప్రాముఖ్యత గమనించి గౌరవించాలి. కుల దూషణ పనికిరాదు. ఆ యా కుల దేవతలు, వంశ దేవతలు తమాషా చూస్తూ కూర్చోరు. గోత్రాలకు కూడా ఋషులుంటారు. గోత్రం తెలియని వారు పరమశివుని గోత్రం.ఇక మనం మాట్లాడుకుంటున్న గ్రామ దేవతలు ఆయా కులాల వారిగా తమ తమ పెద్దల నుంచి వారసత్వంగా పూజించే సత్ సంప్రదాయం మనకు ఉంది. మన రక్షణ వ్యవస్థలో అంచెలంచెలు ఉన్నట్లే మన దేవతలలో కూడా ఈ అంచెలంచెలు దశ ఉంది. మన తొలి రక్షణ కవచం గ్రామ దేవతలు. వీరికే మన మొదటి మొర. తరువాత నవగ్రహాలు. అష్ట దిక్పాలకులు. తరువాత వాటి అధిదేవతలు. ప్రత్యధి దేవతలు అంటే కంట్రోలింగ్ దేవతలు. సురక్షితంగా మన జన్మ కర్మలను అనుసరించి మనకు వీరి ద్వారానే ఫలితాలు విడుదల అవుతుంది. ఈ నిచ్చెన మెట్ల వంటి రక్షణ వ్యవస్థలో ఏడేడు లోకాల దేవతలు వారి నియుక్త స్థానాలు ఉంటాయి. తరువాత ఉప దేవతలు... దేవాలయాలకు వెళ్ళే వారికి తెలుస్తుంది గుడి నలువైపులా ఉపదేవతలకు బలి హరణం సల్పుతూ శాంత పరుస్తారు. ఇక ప్రధాన దేవతలు వారి మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. ఈ దేవతల పూజలలో నియంత్రణ కోల్పోయిన సందర్భంలో దిగి వచ్చిన శంకర భగవత్పాదులు ఆసేతు హిమాచలం కాలి నడకన పర్యటించి... శుష్క మతాలను, శుష్క దేవతారాధనలను తమ అద్వైత వేదాంతంతో తుత్తినియలు చేసి షణ్మతస్థాపన చేసి మనలను తరింప చేశారు. ఆ ఆరు ప్రధాన మతాలలో ముందుగా 1.సూర్యుడు, 2.విష్ణువు, 3.గణపతి, 4.శివుడు, 5.శక్తి అంటే అమ్మవారు, 6. సుబ్రహ్మణ్యస్వామి. వీరే మనకు ఆరాధ్యులు. మళ్ళీ వీరి వీరి ప్రత్యేకతలు వారిచ్చే రక్షణలు స్పష్టంగా చెప్పారు. వీరి అవసరం రీత్యా ఎత్తిన అవతారాలు... చేసిన సంహారాలు, వారి స్తుతులు, ప్రార్థనలు మళ్ళీ వీరందరికీ పైన ఉన్న శ్రీమాత శ్రీ మహారాజ్ఞి...ఈ దేవతలను పూజించే మంత్ర యంత్ర తంత్ర విద్య రహస్యాలు, వారిని ప్రసన్నం చేసుకునే యజ్ఞ యాగాది క్రతువులు...ఉన్మేష నిమిషోత్పన్న విపన్న భువనావళి ద్వారా సృష్టి స్థితి లయ కాల వ్యవధి, యుగ ధర్మాలు...ఇంత వ్యవస్థ ఉంటేనే ఈ సృష్టి నిలబడి నడుస్తోంది. ఊరికే నోటి వాచాలత్వంతో అదేముంది, ఇదేముంది అనే వ్యక్తి వల్ల ఒక్క ఆకు పెరగదు ఒక్క ప్రాణి ఆగదు. ఇంత వ్యవస్థను తమ తపస్సుతో దర్శించి వేద రూపంలో అందించిన మహర్షులు, జ్ఞానులు ఎంత పూజనీయులు. ఆ విషయాలన్నీ మనకు రాయించి బహూకరించిన పరమ పూజ్యులు వేదవ్యాసులు. ఆ వేదాలను నాలుగు భాగాలుగా ఆయన విభజించి సులభం చేశారు. అవి అర్థం కావాలని ఉపనిషత్తులు రాసారు. ఇంకా మనలాంటి సామాన్యులకు అందుబాటులో ఉంచడం అవసరమని పురాణాలు రాసి ఇచ్చారు. ఇంకా ఉదాహరణ కోసం జయం పేరుతో మహాభారతం, భాగవతం, భగవద్గీత వంటి ఇతిహాసాలు కూడా ఇచ్చారు. ఇవేవీ కూడా చదవని అజ్ఞానం ఉంటే తరించాలని నామస్మరణ చివరి మార్గంగా చెప్పారు. కనుక గ్రామ దేవతలు మన వ్యవస్థలో పునాదులు...వారిని పూజంచడం మన ప్రాథమిక విధి. ఎక్కడైనా నాలోని నాస్తికత చూపితే మన్నించండి.. ఏ విషయం గ్రహించాలన్నా కాలం కలిసి రావాలి.



-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్థి).

# సాయిబాబా సేవలు ప్రశంసనీయం

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో కీలకపాత్ర

## -సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి



**విజయవాడ, ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాచార, పౌర సంబంధాల శాఖలో ప్రచార సహాయకులు, దృశ్య శ్రవణ సూపర్‌వైజర్‌గా 33 సంవత్సరాలపాటు సుదీర్ఘ సేవలందించిన ఆగం సాయిబాబా ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఆడియో విజువల్ సూపర్‌వైజర్ (ఏవీఎస్)గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఆగం సాయిబాబాకు ప్రభుత్వ అతిథిగృహ ఆవరణలో గల డీఐపీఆర్‌వో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అభినందన సభకు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సాయిబాబా దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో సమాచార శాఖ కీలకపాత్ర వహిస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అత్యంత కీలకమైన సమాచార శాఖలో విధులు నిర్వర్తించడం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. 33 ఏళ్ల పాటు కాకినాడ, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడలోని కార్యాలయాల్లో అలుపెరగని సేవలందించి ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించడం, ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వంటి విషయాల్లో సాయిబాబా ప్రతిభ నేటితరం ఉద్యోగులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. దాదాపు 10 మందికిపైగా జిల్లా కలెక్టర్ల వద్ద పనిచేసి ప్రతి ఒక్కరితో శభాష్ అనిపించుకొని నేడు పదవీ విరమణ చేస్తున్న సాయిబాబా సేవలను భవిష్యత్తులో సమాచార శాఖ వినియోగించుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్‌కుమార్, టి.కస్తూరి, రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీవీ కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ బి.పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర్ నారాయణ, జీవీ ప్రసాద్, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహన్‌రావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సహాయకులు వీవీ ప్రసాద్, కమిషనర్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ సహాయ సంచాలకులు, జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ నాయీబ్రాహ్మణ కుటుంబాలకు అండగా ఉంటుంది..



**కూకట్ పల్లి,ఏప్రిల్30 (వార్తాప్రభ):**నాయీబ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశానికి జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నాయి బ్రాహ్మణులు కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణులు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,పన్నాడి రమేష్ నాయి, ఉపాధ్యక్షుడు నరసింహ నాయి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు స్వామినాయి, కెపిహెచ్బి అధ్యక్షులు చంద్రమౌళి నాయి, మాజీ అధ్యక్షులు భాస్కర్ నాయి, భాగ్యనగర్ కాలనీ, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు పలికిన యువ నాయకుడు



**పుట్టపర్తి ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరమ్మకు మద్దతుగా యువనాయకులు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి నల్లమాడ మండలం చారువల్లి పంచాయితీ పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసే వేయించి తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## వాస్తవాల వెలుగులు



పుస్తకాలు చదివితే
మస్తకాలు వెలగవా!
విజ్ఞానం జ్యోతులై
అజ్ఞానం తరమవా!
చేయి చేయి కలిపితే
సమైక్యత ఉండదా!
మనసు మనసు కలిస్తే
అనురాగం పండదా
కోపగుణం జయిస్తే
అనర్థం తొలగిపోదా!
మనసు అదుపు చేస్తే
మనశ్శాంతి దొరకదా!
మితిమీరిన కోరికలు
ముప్పు తెచ్చి పెట్టవా!
గతి తప్పిన మనసులే!
అలజడి సృష్టించవా!
ఆత్మవిశ్వాసముంటే
అద్భుతాలు జరగవా!
పట్టుదల కల్గియుంటే
విజయాలు చేకూరవా!
అక్షరాలను నమ్మితే
అందలమెక్కించవా!
భవిష్యత్తు బాగు చేసి
ఘనత తెచ్చి పెట్టవా!

-గద్వాల సోమన్న
9966414580

# నగర పరిశుభ్రత అందరి బాధ్యత

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా సర్కిల్ వన్ కార్యాలయంలో జరిగిన మొబైల్ కోర్ట్ లో నమోదైన 25 కేసులు కార్పొరేషన్ కోర్ట్ న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి, సర్కిల్ వన్ పరిధిలో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 25 కేసులపై విచారణ జరిపి రు 14730/- జరిమానా విధించారు. ప్రజలు కానీ వ్యాపారస్తులు కానీ రోడ్లపై చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన రోడ్డుపై పెంపుడు జంతువుల్ని ఉంచిన లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోడ్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు. ఒకసారి జరిమానా విధించాక రెండోసారి కూడా అదే తప్పు చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-1 డాక్టర్ సురేష్, 38,39,42,44,51,52 సానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు సెక్రటరీలు పాల్గొన్నారు.

# చంద్రబాబువి దగా కోరు హామీలు

## కూటమి మేనిఫెస్టో పై వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ విమర్శలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల కోసం చంద్రబాబు దగాకోరు హామీలతో మేనిఫెస్టో తయారుచేసి మళ్ళీ ప్రజల ముందుకు వచ్చారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అలవికాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని ఆకుల ధ్వజమెత్తారు. గత 20 14 ఎన్నికల సందర్భంగా అధికారం కోసం 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశాడని విమర్శించారు. అందుకే ఈసారి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాని మోడీ బొమ్మ లేకుండా బీజేపీ నాయకులు జాగ్రత్త పడ్డారని ఎద్దేవా చేశారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాపీ కొట్టి ఇక్కడ అమలు చేస్తామని చంద్రబాబు చెబుతున్నారని, అందుకే ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి బిజెపి రాష్ట్ర ఇంచార్జి సిద్ధార్థ నాథ్ కూడా ఇష్టపడలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం బిజెపి జనసేన ను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ సీఎం జగనన్న సారథ్యంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలంతా కోరుతున్నారని ఆయన అన్నారు. సీఎం జగనన్న నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణ యుగం వైపు ప్రయాణిస్తుందని ప్రజలు నమ్ముతున్నారని ఆకుల పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ ఎంపీ సీట్ తో పాటు ఏడు అసెంబ్లీ సీట్లు వైసిపి కైవసం చేసుకుంటుందని ఆకుల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజా నాయకుడి వెంటే నడుస్తాం,

- కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం..
- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్
- సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి మరియు ఎం.విఠల్

**కూకట్ పల్లి,ఏప్రిల్30(వార్తాప్రభ):**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చంద్రారెడ్డి,విఠల్ ల వారి ఆధ్వర్యంలో సుమారు 500మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం అని గ్రహించి మంగళవారం



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి.ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని,పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని,కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,నల్ల సంజీవ రెడ్డి,కృష్ణ ముదిరాజ్,మరేళ్ల శ్రీనివాస్,మందుల శివకుమార్, సోపాన్ రావు,మద్దెల రాము, వెంకటేష్ యాదవ్,పార్టీలో జాయిన్ అయిన వారు నరసింహ చారి, రామ్ రెడ్డి,బి.విఠల్,మల్లికార్జున్, అప్పారావు,జోగారావు,సతీష్, శ్రీనివాస్,రాము,దేవిడ్, నరసింహారెడ్డి,రాజేష్,మహిళలు, తేజమ్మ,తదితరులు పాల్గొన్నారు..

# పార్టీ మేనిఫెస్టో..... నాయకుడి సత్తాతోనే రాష్ట్ర,నగరాల అభివృద్ధి

## పశ్చిమను మోడల్ నియోజకవర్గంగా మారుస్తా

## జై భారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జైభారత్ పార్టీ మేనిఫెస్టో, దానిని అమలుచేసే చిత్తశుద్ధితోనే పశ్చిమ నియోజక అభివృద్ధి సాధ్యమని జైభారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) విమర్శించారు. తమ నాయకుడు జేడీ లక్ష్మీనారాయణకు విజన్ తోపాటు నిజాయితీ ఉందన్నారు. పోతిన రాము మంగళవారం భవానీపురం, స్వాతి రోడ్, కరకట్ట ప్రాంతంలో ఇంటి ప్రచారం చేశారు. జై భారత్ బ్యాటరీ టార్చ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థగా వచ్చిందని, అవినీతి రహిత పాలన అందించడమే తమ లక్ష్యమని అన్నారు. విజయవాడ పశ్చిమలో ప్రజాప్రతినిధులు తరచూ మారుతుండటం వల్ల అభివృద్ధికి విఘాతం ఏర్పడుతోందన్నారు. రాజకీయ పార్టీలు ఇక్కడి అసెంబ్లీ అభ్యర్థులతోనూ రాజకీయం చేస్తున్నాయని పోతిన రాము పేర్కొన్నారు. ఆర్థిక నేరాలు చేసినవారు, కొత్త వారు ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. స్థానికుడిగా తనకు పశ్చిమ నియోజకవర్గం సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, జైభారత్ కు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మారుస్తానని పోతిన వెంకట రామారావు స్థానిక ప్రజలకు వివరించారు. పోతిన రాముతోపాటు మైనారిటీ యువనేత షేక్ మహబూబ్ భాషా ప్రచారంలో పాల్గొన్నారు.

# మే4వ తేదీన చండీ హోమం



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఈ నెల నాలుగవ కాకినాడ చల్లా వారి కళ్యాణ మండపంలో గణపతి హోమం,చండీ హోమం ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణత్వం ప్రతినిధులు రాయవరపు ప్రభాకర్, వై.పద్మనాభ స్వామి తెలిపారు. లోక కళ్యాణార్థం,దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాలకులకు పాలనలో ఎటువంటి ఆటంకాలు, ఒడిదుడుకులు ఉండకుండా ఉండాలి అని ఉద్దేశ్యంతో ఈ హోమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు ఈకార్యక్రమం మొదలవుతుంది అని,అనంతరం మధ్యాహ్నం బ్రాహ్మణులకు ప్రసాద వితరణ ఉంటుందని వారు తెలిపారు.

# పాలిసెట్ 2024 ప్రాధమిక కీ విడుదల : నాగారాణి



**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పాలిసెట్ 2024 ప్రశ్న పత్రం యొక్క ప్రాధమిక "కీ" ని రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి ద్వారా మంగళవారం విడుదల చేసినట్లు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ చదలవాడ నాగారాణి తెలిపారు. ప్రాధమిక "కీ" https://apsbtet.ap.gov.in వెబ్ సైట్ నందు అందుబాటులో ఉందన్నారు. "కీ" లో అభ్యంతరాలు ఉంటే వారు తమ అభ్యంతరాల్ని asexams.apsbtet@gmail.com కు మే 4వ తేదీ లోపు పంపవచ్చన్నారు. ఫైనల్ "కీ" మే 5వ తేదీన https://apsbtet.ap.gov.in వెబ్ సైట్లో అందుబాటులో ఉంచబడుతుందని కమిషనర్ ప్రకటించారు. ఫలితాల ప్రక్రియను వేగవంతం చేసి మే 10 వ తేదీ లోపు ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తామని నాగ రాణి వివరించారు.

# సైకిల్ గుర్తుకు ఓటువేసి బీవీ ని గెలిపించండి...

● గ్రామ టిడిపి నాయకులు భార్గవ్ యాదవ్.....



**నందవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** నందవరం మండలంలో ముగతి గ్రామములో మంగళవారం ఉదయం గ్రామపంచాయతీలో టీడీపి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, నియోజకవర్గ తెదేపా అభ్యర్థి బివి జయనాగేశ్వర రెడ్డి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి ప్రెసిడెంట్ కొండ్దరెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ తాయన్న, గుగ్గరి నరసింహులు, గడ్డమీద శీను, నడిపి నరసన్న, మంత్రికి రాజు, ఈడిగ వెంకటేష్, దస్తగిరి, వెంకటేశు నాయకులు ప్రచారం నిర్వహించారు.

# రాష్ట్రంలో అభివృద్ధి కూటమితోనే కాగిత శిరీష



**కృత్తివెన్ను,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ తెలిసేలా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకునే క్రమంలో పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక పంచాయతీలో పర్యటించిన కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష రాష్ట్ర అభివృద్ధి ఉమ్మడి పార్టీలతోనే సాధ్యమని అన్నారు వైసిపి మేనిఫెస్టోలోని అంశాల్ని, ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో అంశాల్ని పరిశీలించినట్లయితే ప్రజోపయోగ సంక్షేమ పథకాలు ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోనే ఉన్నాయని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి పార్టీలకు సంబంధించి పార్లమెంటు అభ్యర్థి అయిన బాలశౌరిని, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కృష్ణ ప్రసాద్ ను గెలిపించాల్సిందిగా కాగిత శిరీష అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన చేరిక



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు స్ఫూర్తిగా తీసుకొని జనసేన పార్టీలోకి కాకినాడ రూరల్ లో వందలాదిగా వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోనికి చేరుతున్నారని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ తూరంగి పగడాల పేటకు చెందిన 40 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. వారందరినీ పంతం నానాజీ గారు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుంటానని, ఏ కష్టం వచ్చినా ముందుండి నడిపిస్తానని ఆయన తెలిపారు.

# సర్నాల గెలిపించినా...మైలవరం ను పాలించేది కడప రెడ్లే - పిల్లి సురేంద్ర బాబు

● సి ఎం వొ మెట్టులెక్కే అర్హత కూడా తిరుపతిరావు కు ఉండదు ● సామాజిక న్యాయాన్ని పక్కనపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కింది ● మైనింగ్ ద్వారా సంపాదించిన సొమ్ము ను ఎన్నికల్లో ఖర్చు పెట్టాలని చూస్తున్నారు ● మైలవరం అభివృద్ధి సాధించాలంటే వైసీపీ ఓడిపోవాలి ● విలేకర్ల సమావేశంలో సురేంద్రబాబు





**మైలవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పొరపాటున సర్నాల తిరుపతిరావు ని గెలిపించనా మైలవరం నియోజకవర్గాన్ని ఏలేది కడప రెడ్లేనని సమత సైనిక్ దళ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు అన్నా రు.స్థానిక మైలవరం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన ఎస్ ఎస్ డి సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ సామాన్యు డికి సీటు ఇచ్చామని గొప్పలు చెప్పుకుం టున్న వైసీపీ నేతలు సమాన్యుడైన తిరుపతిరావు ని గెలిపిస్తే మైలవరాన్ని కడప రెడ్లే పాలిస్తారన్నారు.రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదని, దళితులని చంపి డోర్ డెలివరీ చేస్తున్నా కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. డాక్టర్ సుధాకర్ ని ఏవిధముగా హింసించారో అందరికీ తెలుసనీ,ఇలా అనేక మంది దళితులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ని ఇంటికి పంపే సమయం వచ్చిందన్నారు.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 27 దళిత పథకాలను నిర్వీర్యం చేసి దళితులను నట్టేట ముంచిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే పుస్తకాన్ని దళిత వాడల్లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల మీద మారణ హోమం జరుగుతుంటే ఆ బాధిత వర్గా లకు బరోసాఇచ్చి రక్షణ కల్పించవలసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాడుల కు పాల్పడ్డ వారికి పూర్తి ప్రభుత్వ సహకారం ఇస్తూ వారికి రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు.దాడిశెట్టి రాజా, తోట త్రిమూర్తులు, జగ్గిరెడ్డి,బొత్స సత్యనారాయణ,పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి లకు ఉన్నత పదవులు ఇస్తూ బడుగు,బలహీన,వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.పైకేమో సామాజిక సాధికారత లోపలంతా కుల ఉన్మాదం తో వ్యవహరిస్తూ బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి సభలో నా ఎస్సీ, నా ఎస్టీ,నా బిసి,నా మైనార్టీలని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి అధికారంలేని,నిధులు లేని,ప్రాధాన్యతలేని పదువులు దళితు లకు ఇచ్చి అత్యంత కీలకమైన, సంపాదన కలిగిన పదవులు మాత్రం తన సామాజిక వర్గం వారికే ఇచ్చి నిజమైన సామాజిక సాధికారతకు నిజమైన అర్థం చెప్పిన వ్యక్తి, ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.ఈ రాష్ట్రంలో 1100 నామినేటెడ్ పోస్టులు ఉంటే 750 పోస్టు లు కేవలం తన సామాజిక వర్గానికే కట్ట బెట్టారని వెల్లడించారు.ఛీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, డి.జి.పి రాజేంద్రనాధ్ రెడ్డి, సి.ఎం అదనపు కార్యదర్శి ధనుంజయరెడ్డి, సి ఎం వొ యస్ డి కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, గనుల శాఖ పెద్దిరెడ్డి,ఆర్థిక శాఖ గుబ్బన రాజేంద్రరెడ్డి, ప్రభుత్వ చీఫ్ ఎఫ్ శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ పొన్న వోలు సుధాకరరెడ్డి, టిటిడి చైర్మన్, శ్రీశైలం,శ్రీకాళహస్తి, అన్నవరం దేవస్థానం చైర్మన్లు అలాగే సి ఆర్ డి ఏ,ఉడా, తూడ చైర్మన్లు రెడ్లేనని, పార్లమెంట్ పదవులు, పార్టీ పదవులు అన్ని తన సామాజిక వర్గం వారికి ఇచ్చారని సురేంద్రబాబు తెలియజేశారు.మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, బియ్యం మాఫియా, గంజాయి మాఫియా మొత్తం తన ముఖ్య అనుచరులకి అప్పజెప్పి లక్షల కోట్ల డబ్బులు కొట్టేసి ఆ డబ్బుతో 2024 ఎలక్షన్ గెలవటం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించా రు.మైలవరం నియోజకవర్గంలో జగన్ మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి ల పూర్తి సహకారంతో మంత్రులు జోగి రమేష్, అంబటి రాంబాబు,ఎంపి నందిగామ సురేష్, ఎం ఎల్ సి రఘురాం వారి అనుచరులు దాదాపు రూ.2 వేల కోట్లు అక్రమ మైనింగ్ ద్వారా సంపాదిం చారని ఆరోపించారు.రాష్ట్ర ప్రయోజనా లు,అలాగే మైలవరం నియోజక వర్గం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వైసీపీ కి రాబోయే ఎలక్షన్ లో ఓట్లు ద్వారా బుద్ధి చెప్పాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు మైలవరం ప్రజానికానికి విజ్ఞప్తి చేశారు.

# నా ఎస్టీ, నా ఎస్సీ, ఆ బీసీ, నా మైనారిటీ సమన్యాయమే జగనన్న ఎజెండా



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** నా ఎస్టి నా ఎస్సీ నా బిసి నా మైనారిటీ చివరికి ఓసీలను సైతం కాపు నేస్తం ఈ బీసీ నేస్తం తదితర పథకాల ద్వారా సమన్యాయం చేయగలిగిన ఏకైక ఎజెండా ఉన్న ముఖ్యమంత్రి ఒక వైఎస్ జగన్మోహన రెడ్డి మాత్రమేనని ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ కాపు కార్పొరేషన్ రుణాల సమయంలో గతంలో రెండు లక్షల రూపాయలకు లక్ష సబ్సిడీ ఉంటే 50వేల సబ్సిడీతో లక్ష రూపాయల రుణం ఇప్పించి ఆనాటి నాయకులు కమిషన్లు దండుకున్న వైనం నిజం కాదా అని ఆమె ప్రశ్నించారు. ఆ 50వేల రూపాయలు రుణం వల్ల సొమ్ము పోయే శని పట్టే అన్న చందంగా తీసుకున్నది 50000 కానీ జీవితంలో కార్పొరేషన్ లోన్ పొందే అవకాశం లేకుండా లబ్ది పొందిన వారి జాబితాలోకి వెళ్లే విధంగా చేశారని ఆమె చెప్పారు. అవినీతి రహిత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం మాత్రమే అని గృహ నిర్మాణ శాఖ రుణాలలో సైతం తమ చేతి వాటం ఆనాడు చూపించారన్నారు. చేనేత అన్నలకు వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో ప్రస్తుతం ప్రతి ఏటా ఇరవై నాలుగు వేలు, టిప్పర్ ఆటో క్యాబ్ లారీ డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి సంవత్సరం 10000 రూపాయలు చేయూత పథకం ద్వారా నాయి బ్రాహ్మణులకు టైలర్లకు రజకులకు ఇచ్చే పదివేల రూపాయలు మరోవైపు పూజారులకు చర్చి ఫాదర్ లకు మసీదు పూజారులకు అందజేసే నెలవారీ సొమ్ము లా నేస్తం ఇవి అన్ని సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి నాయకుడు మేనిఫెస్టోలో చెప్పకపోవడం ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారన్నారు. ఎవరు ఎంత పథక రచన చేసిన మేనిఫెస్టోను భగవద్గీత కురాన్ బైబిల్ లా గౌరవించే జగనన్న ఏమైతే తమ మేనిఫెస్టో ద్వారా చెప్పారో అవి మొత్తం చేస్తారన్న విశ్వసనీయత రాష్ట్రంలో ప్రతి గుండెకు తెలుసు అన్నారు. విస్సన్నపేట మండలం లో వైసీపీ సీనియర్ నాయకులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు సహకార సంఘం అధ్యక్షులు జిల్లా మండల గ్రామ ప్రాంతాలలో నామినేటెడ్ పోస్టులలో ఉన్నవారు ముఖ్యంగా ఓటర్ దేవుళ్ళ ఆశీస్సులతో నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డి విజయవాడ హ్యాట్రిక్ ఎంపీగా కేశినేని నాని విజయం సాధిస్తారని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ముచ్చటగా మూడవసారి తిరువూరు సెంటిమెంటును బ్రేక్ చేస్తూ నల్లగట్ల స్వామి దాస్ అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారని ఆమె చెప్పారు.

# కళను మెచ్చారు... డాక్టరేట్ ఇచ్చారు



**నర్సాపురం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** చాలా మంది వారు చేసే వృత్తి, ఉద్యోగాలు తోనే తృప్తి పడుతుంటారు. అతి కొద్దిమంది మాత్రమే తమ పనులతో పాటు ఇతర రంగాలపై శ్రద్ధ చూపుతూ ఉంటారు అలాంటి కోవకు చెందిన వ్యక్తి కడలి సత్యనారాయణ. టెలిఫోన్ సత్యనారాయణ అంటే అందరికీ తెలుస్తుంది. నాటక రంగంపై ఉన్న ఇష్టంతో ఆయన ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. పలు బహుమతులు, అవార్డులు గెలుచుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ఏప్రిల్ 2024 సంవత్సరంలో తమిళనాడులోని ఊటీలో డాక్టరేట్ ను ప్రధానం చేసింది. 1981 సంవత్సరంలో టెలికాం శాఖలో ఆయన లైన్ మాన్ గా చేరారు 39 సంవత్సరాలు పనిచేసి మార్కెటింగ్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. కడలి ఉద్యోగం చేస్తూనే, నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు. 1996 సంవత్సరంలో ఊరుకో రుద్రమ్మ అనే నాటకం ద్వారా ఆయన నాటక రంగ ప్రవేశం చేశారు. తాళిబొట్టు, పూలరంగడు, పుటుక్కు జర జర డుబుక్కు, కట్నాలు కాపురాలు వంటి సుమారు 1600 నాటక ప్రదర్శనలు ఇచ్చారు. చింతామణి, బాలనాగమ్మ, అల్లూరి సీతారామరాజు, సత్య హరిచంద్ర, శ్రీ వీరబ్రహ్మం జీవిత చరిత్ర , చిల్లర కొట్టు చిట్టెమ్మ, రంగస్థల రత్నాలు వంటి వివిధ నాటకాలలో ఏకపాత్రాభినయం చేశారు. భక్త నంద అనే నాటకానికి 2003 వ సంవత్సరంలో రవీంద్ర భారతి, హైదరాబాదులో నంది అవార్డు అందుకున్నారు. 2000 సంవత్సరంలో శిరిడి సాయి నాట్యమండలి స్థాపించి, సీనియర్ కళాకారులను ప్రోత్సహించారు. నూతన కళాకారులు కూడా అవకాశాలు ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాక, వివిధ రాష్ట్రాలలో నాటకాలు ప్రదర్శించారు. వేలాదిమంది ప్రేక్షకుల ప్రశంసలు, జేజేలు అందుకున్నారు. ఇప్పటికీ సత్యనారాయణ నాటక ప్రదర్శనలు ఇస్తూనే ఉన్నారు. డాక్టరేట్ అందుకున్న సత్యనారాయణ ను ఇటీవల ఆకన దొరబాబు, ఎర్రంశెట్టి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సత్యనారాయణ వార్తాప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ 39సంవత్సరాల జీవితంలో కలుగని ఆనందం ఈ పురస్కారంతో దొరికింది అన్నారు. తండ్రి కడలి వెంకన్న మామ చెల్ల బోయిన వీరంశెట్టి, బావమరిది చేలబొయన రామిశెట్టి నాటకాలు వేసేవారు అన్నారు. వారి ప్రేరణతో ఈ రంగంలోకి వచ్చినట్లు కడలి తెలిపారు. తనను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఎంతగానో రుణపడి ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ తిరుమణి నాగమల్లేశ్వరరావు, వేంద్ర కళ్యాణ శ్రీనివాస్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# నామినేషను తోనే నాని గెలుపు ఖాయమైంది -మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు షేక్ బాజీ



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** నామినేషను తోనే ఎంఎల్ఏ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) విజయం ఖాయమైందని వైసీపీ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు షేక్ బాజీ, సంచార జాతుల కార్పోరేషన్ డైరెక్టరు షేక్ సయ్యద్ లు ధీమా వ్యక్తం చేశారు. గుడివాడ చేసిన అభివృద్ధి గడపగడపకి అందించిన సంక్షేమాన్ని తెలియజేసే కరపత్రాలను 11 వ వార్డులో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాజీ, సయ్యద్ లు మాట్లాడుతూ నామినేషన్ విజయవంతం కావడంతో దిక్కుతోచని ప్రత్యర్థులు వైసీపీ అభ్యర్థి నానిని ఎదుర్కోలేక కుటిలయత్నాలకు పాల్పడుతున్నారన్నారు. గత నాలుగు సార్లుగా ఎం.ఎల్ఏ గా దూసుకువెళ్తున్న నాని ఆయిదవ సారి ఎంఎల్ఏ గా సత్తా చాటతారన్నారు. పేద ప్రజల ఆశీస్సులు, భగవంతుని ఆశీస్సులు నిండుగా, మెండుగా ఉన్న నానిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థుల సత్తా చాలదన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్ మరియు గృహ సారుదులు యాకుబ్ గారు ఎండి ఇబ్రహీం సాలెహా. సయ్యద్‌తీఖుప్త్రబశ్రీశ్రీఖు మరియు నాగుల ఖాదర్ బేగ్ ఎండి భాష బాబులు డోర్ టు డోర్ జగన్ గారి సంక్షేమ పథకాలు మరియు గుడివాడ నాని గారు చేసిన అభివృద్ధి గురించి చెప్పడం తోపాటు రెండు ఓట్లు ఫ్యాన్ కు వేయమని చెప్పడం జరిగింది.

# కార్మిక, శ్రామికులకు, పేద వర్గానికి మే డే శుభాకాంక్షలు - భేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో మేడే దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు, శ్రామికులకు, రైతు కూలీలకు, రైతులకు పేద వర్గానికి చెందిన జనులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు బీసీ నేత "భేరిలితెలిపారు. బీసీ పోరాటయోధుడు, బీసీల కు న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి యూనివర్సిటీ గేటు వద్ద మేడే పురస్కరించుకొని సమావేశం జరిగింది. సుమారుగా 80 శాతం ఉన్న ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ పేద జనుల కోసం పోరాడుచున్న ఆంధ్ర రాష్ట్రంలో బోడె రామ్ చందర్ గారి పైన అగ్రవర్ణాల చేస్తున్న దాడి, దౌర్జన్యాలు బీసీ ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, అభిమానులు తీవ్ర నిరసన తెలుపుతూ ఖండించడం జరిగింది. తరతరాలుగా పేద ప్రజానీకమైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కూలి జనాలపై అగ్రవర్ణాల ధనవంతుల దౌర్జన్యాలు దాడులు కొనసాగడం శోచనీయం. పోరాటమే ఏకైక లక్ష్యంగా అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ యొక్క జేఏసీ ఏర్పాటు చేసి తెలుగు రెండు రాష్ట్రాల్లో పోరాటం చేసి అధికారం సాధించడం కోసం జైసి రూపంలో అందరూ పాల్గొనాలని బీసీ ఐక్యవేదిక.అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పేద జనం కోసం కూలీ వర్గం కోసం కార్మిక కర్షక దీనజనులకు అండగా న్యాయం కోసం పోరాటం చేద్దామని ప్రజలకు ఇందులో భాగస్వామ్యం కమ్మని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగు ఉమ్మడి రాష్ట్రాల చైర్మన్ తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు,, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మాణిక్ సింగ్, స్టూడెంట్స్ చేసి చైర్మన్ యాదవ్, మేడే ఉష కమిటీ చైర్మన్ మరియు కార్మిక విభాగం కార్యదర్శి, సుదర్శన్ సింగ్, ప్రవీణ్ కుమార్ శివ రాజయ్య, బిసి ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి యాదవ్ పాల్గొని న్యాయపోరాటం కోసం భవిష్య ప్రణాళిక కోసం మే 11వ తేదీన సాయంకాలం నాలుగు గంటలకు సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం చేద్దామని ఏకగ్రీవ ఆమోదంతో సమావేశం ముగిసింది.

# బిజెపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వైసీపీ తీర్థం



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల గ్రామంలో వైసీపీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీకి చెందిన బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వంగర శ్రీనివాసరావు వైసీపీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజనీర్ మేడ శ్రీనివాసరావు, తాత కుంట్ల గ్రామ సర్పంచ్ ప వెంకటేశ్వరరావు ఎంపీటీసీ మేడ తిరుపతిరావు కట్టా ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాలేషా జిల్లా డైరెక్టర్ రాణి విస్సన్నపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు మసీదు కమిటీ అధ్యక్షులు బాజీ బాబా కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరికలు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన కన్నబాబు



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామం,ఎఎస్ఆర్ కాలనీలో , ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో తూరంగి గ్రామ వైసీపీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో విడదాసుల సత్తిబాబు ,ఆర్.. కృష్ణ ,డి. సత్తిబాబు ,కె.సత్యనారాయణ,బి.వీరబాబు, ఎన్.కుమార్, యేసుకుమార్, దుర్గ ప్రసాద్, కృష్ణవేణి, బంగారమ్మ,పిల్లి నూకరాజు, రిసా పనస రాజు తదితరులు 200,మంది తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఎన్టీఆర్ జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శి గా పాచిగొల్ల వెంకట రత్నరాజు(పండు)



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ముఖ్య మంత్రి పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో..... మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం కు చెందిన పాచిగొల్ల వెంకట రత్నరాజు(పండు) నూ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శి గా నియమించారు.పండు ప్రారంభం నుండి వైఎస్ఆర్సిపి సానుభూతిపరుడుగా ప్రస్తుతం పార్టీ లో చురుకు గా పాల్గొంటూ యువనాయకుడు గా సేవలు అందిస్తున్నారు.

# కేబీఎన్‌లో స్వల్పకాలిక కంప్యూటర్ కోర్సులు

**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కాకరపర్తి భావనారాయణ కళాశాలలో కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో స్వల్పకాలిక కంప్యూటర్ కోర్సులను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం వేసవి శెలవులను పురస్కరించుకొని తక్కువ ఫీజుతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్ ఆఫీస్, టాలీప్రైమ్, కోర్సులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల కాలపరిమితితో ఈ కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. రోజు ఒక గంట తరగతి బోధనతో పాటుగా మరో గంట ల్యాబ్ సదుపాయాన్ని అందిస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెం %-% 9849517440కు సంప్రదించాలని కోరారు.

## మంచి చేసే ఫ్యానును ఇంట్లో పెట్టుకోండి.. చెడు చేసిన సైకిలును బయట పడేయండి.. తాగి పడేసే గ్లాసును సింక్ లో పడేయండి..

● 34వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం.. ● నందివాడ మండలం లోని రుద్రపాక, గాజులపాడు, గోపాలపురం, బండివాని గూడెం, పోలుకొండ, శంకరంపాడు గ్రామాల్లో గడపగడప ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాని




**గుడివాడ (నందివాడ), ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 34వ రోజుకు చేరుకుంది. నందివాడ మండలంలోని రుద్రపాక, గాజులపాడు, గోపాలపురం, బండివానిగూడెం గ్రామాల్లో ఉదయం పూట ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారం పూర్తి చేసారు. పోలు కొండ శంకరం పాడు గ్రామాల్లో సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో గ్రామ గ్రామాన గజ మాలలతో ప్రజానీకం మరియు వైసిపి శ్రేణులు ఎమ్మెల్యే కొడాలి నానికు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీ మణులు స్వాగతం పలుకగా, పూల మాలలతో ప్రజానీకం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ నాయకుడంటే ప్రజల్లో నమ్మకముండాలి.. ఒక మాట చెప్తే చేస్తాడన్న నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు. 2004లో జాబు రావాలంటే బాబు రావాలని చంద్రబాబు చెప్పిన మాటలు విని ఓటేస్తే ఏం జరిగిందని..? సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అంతేగాక చంద్రబాబు రైతు రుణమాఫీ పై తొలి సంతకం అన్నాడు.. బ్యాంక్ లలో పెట్టిన బంగారం వేలం వేయించాడు. ఇన్ టైమ్ లో రైతులకు ఏ ఒక్క మంచి పని అయినా చేశాడా ? అని ప్రశ్నించారు. వ్యవసాయం దండగ అని చెప్పింది చంద్రబాబు కాదా..? రైతులకు ఉచిత కరెంటు ఇస్తే ఆ తీగల మీద బట్టలు అరేసుకోవాలి చెప్పిన మాటలు చంద్రబాబువి కాదా? అని ప్రశ్నించారు. డెవలప్మెంట్ విషయంలో కూడా చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. సీఎం జగన్ ది ప్రోగ్రెస్ రిపోర్ట్‌గా కొడాలి నాని అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో నందివాడ మండల ఎంపీపీ పెయ్యాల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు గుత్తా సత్యనారాయణ (చిన్ని), గుజ్జుల చైతన్య జ్యోతి, సచివాలయ కన్వీనర్ చైర్మన్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, సర్పంచులు వసంతల సత్యవతి, గూడపాటి రజిని, జాజుల జోత్స్న, మరియు నందివాడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మొంద్రు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట నాగరాజు, కందుల నాగరాజు, చింతాడ నాగూరు, పరిమి అమృత బాబు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజులపాటి చంద్రశేఖర్, కొండపల్లి చంద్రశేఖర రెడ్డి, కటికల సూర్యచంద్ర, రాజేష్, పూడి సుధాకర్ రావు, సకలాబత్తిన దిలీప్ కుమార్, మేడేపల్లి ప్రసాద్, పేయల శివ, నియోజకవర్గ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పురపాలక సంఘ కార్యాలయానికి కఠారి సత్యనారాయణ పేరు పెడతాం..

● టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో సీనియర్ వైసీపీ నాయకుడు కిలారపు రంగ ప్రసాద్ యాదవ్ మరియు బీ.సీ నాయకులు టీడీపీలో చేరికలు.. రాముకు మద్ధతు పలికిన కఠారి రామ్ కుమార్..




**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నానికు మరో బిగ్ షాక్.. మరో కీలక నేత అవుట్.. టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో సీనియర్ వైసీపీ నాయకుడు కిలారపు రంగ ప్రసాద్ యాదవ్, వైసీపీకు చెందిన బీసీ నాయకులు టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి ఆర్.పి యాదవ్, ఇతర బీసీ నేతలకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము. అలాగే టిడిపి అభ్యర్థి రాముకు మాజీ ఎమ్మెల్యే సర్దార్ ఉక్కు కటారి సత్యనారాయణ కుమారుడు రామ్ కుమార్ మద్ధతు తెలిపారు. గుడివాడ ముద్దుబిడ్డ ఉక్కు కఠారి విగ్రహాన్ని కొత్త మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కొడాలి నాని మోసం చేశాడని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోపే గుడివాడ పురపాలక సంఘ కార్యాలయానికి కఠారి సత్యనారాయణ పేరు పెడతాం, ఆ బాధ్యత నాది అంటూ వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. ముఖ్యంగా నేడు బీసీ, ఎస్సీ, మైనార్టీ సోదరులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు మద్ధతు తెలియజేయడం సంతోషకరమన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం వెల్లువలా టిడిపిలో చేరికలు జరుగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం బీసీలను అన్నివిధాలుగా మోసగించి వారి అభివృద్ధిని మరింత కుంటుపడేలా చేసింది. ముఖ్యంగా ప్రభుత్వ అసమర్థ విధానాలతో చిన్న వృత్తులు చేసుకునే బీసీ సోదరులు తీవ్రంగా నష్ట పోతున్నారు. బీసీ సోదరులందరు చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నడం సంతోషకరం. బీసీ డిక్లరేషన్ చరిత్రాత్మకం –రాష్ట్రంలోని అన్ని వర్గాల బీసీ సోదరులకు ఎంతో మేలు జరుగుతుంది. బిసిల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టించడంతో పాటుగా వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వ చర్యలు శూన్యం. కిల్లారపు రంగ ప్రసాద్ (ఆర్ పి యాదవ్), లోయ ప్రసాద్, పంది ప్రసాద్, కొండేటి సోమయ్య, కోలుసు రవి కోలుసు ముసలి, లోయ నాని తదితర బీసీ నాయకులు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్లూరు కృష్ణారావు, లోయ శివాజీ, గొర్ల శ్రీలక్ష్మి, నెరసు కాశి విశ్వనాథ్, దారం నరసింహారావు, మెరుగుమాల బ్రహ్మయ్య, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, తోట నాగరాజ నున్న పృథ్వీతేజ్, లోయ విజయ్, కొలుసు రాజా, మాగంటి పాండురంగారావు, గొరిపర్తి ప్రసాద్, నెరుసు బోసు పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపి బాలశౌరీ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ నాయకులు :** ఎంపి వల్లభనేని బాలశౌరీ సమక్షంలో వైసీపీకి చెందిన కొయిలాపు రాము మరియు తన అనుచరగళం సుమారు 100 మంది జనసేన పార్టీలో చేరారు. మంగళవారం స్థానిక పామర్రు రోడ్‌లోని పెదకాలవ సెంటర్‌లోని కొయిలాపు రాము స్వగృహంలో 100 మంది వైసీపీ నాయకులకు బాలశౌరీ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఘంటా కుమార్, సుంకర సతీష్, వెంపల గోపాల్, మహేష్, హేమంత్, లీలాప్రసాద్, వల్లూరి సతీష్, శేఖర్, అంకేం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా కాసాని గెలుపు కోసం ఎమ్మెల్యే గాంధీ ఇంటింటి ప్రచారం




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మరియు పలు కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటిటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని,ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని,అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని,ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం అని, అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు,బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## మంతెనలో జోగి రమేష్ ఎన్నికల ప్రచారం



**కంకిపాడు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మండలంలోని మంతెన గ్రా మంలో మంగళవారం పెనమలూ రు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి జోగి రమేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా వైసిపి బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండవీటి వెంకట సుబ్బారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరం గ్రామంలో ప్రతి వీధి తిరుగుతూ మహిళలు, వృద్ధులు, ప్రతి ఒక్కరిని కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ పేదల పక్షపాతి వైసీపీ ప్రభుత్వం రావాలన్న, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సంక్షేమ పథకాల అందాలన్న మడం తిప్పని, మాటతెప్పని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి సునీల్, జగన్, కే వెంకటేశ్వర్ రావు, మల్లేశ్వరరావు, శ్రీను, సుబ్బారావు, మాధవి, తిరువీధుల పాపా, వి పాములు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడను అభివృద్ధి బాధ్యత మాది : ఎంపీ బాలశౌరీ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

● గుడివాడ 30, 22, 21, 25వార్డుల్లో ఎంపి బాలశౌరీ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాముల ఎన్నికల ప్రచారం.. వీధి వీధినా మంగళ హారతులు, పూల మాలలతో ప్రజానీకం ఘన స్వాగతం.. పలు ప్రాంతాల్లో బాలశౌరీ, రాముల సమక్షంలో వివిధ వర్గాల ప్రజానీకం టీడీపీ చేరికలు..




**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పట్టణంలో టిడిపి అభ్యర్థి వెని గండ్ల రాము, ఎంపీ వల్లభనేని బాలశౌరీ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక 30, 22, 21, 25వార్డుల్లో బాలశౌరీ, రాము లు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎక్కడికక్కడ తమ సమస్యలను నాయకులకు వివరించిన ప్రజానీకం, ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా వింటూ తాము ఉన్నామన్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, టిడిపి అభ్యర్థి వేనిగండ్ల రాము లు భరోసా కల్పించారు. వీధి వీధినా మంగళహారతులు, పూలమాలలతో రాముకు ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. పలు ప్రాంతాల్లో బాలశౌరీ, రాముల సమక్షంలో వివిధ వర్గాల ప్రజానీకం టీడీపీ చేరారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి- ప్రచార వాహనంపై నుండి ప్రజలకు బాలశౌరీ, రాములు అభివాదాలు చేసారు. ఈ సందర్భంగా ఎంపి వల్లభనేని బాలశౌరీ మాట్లాడుతూ గుడివాడలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే గేట్ లపై ఫ్లైఓవర్ పట్టుదలతో సాధించాను, ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గుడివాడలో త్రాగునీటి సమస్యకు ప్రభుత్వమే కారణం. అమృత్ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులతో గుడివాడలో త్రాగునీటి – రోడ్ల సమస్య పరిష్కరించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సిఎస్ఆర్ ఫండ్స్ తో పేదలు నివసించే కాలనీల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని, నేటివరకు పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు 40 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేశాం. కేంద్ర నిధులతో గుడివాడలో అనేక ప్రాజెక్టులను నిర్మిస్తాం. ఎమ్మెల్యేగా రాముని, ఎంపీగా నన్ను గెలిపించండి గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యులు కండి పిలుపునిచ్చారు. గుడివాడ అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న కుటుంబాలు ఉండే శివారు కాలనీలన్నిటిలో బాధ్యతగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానన్నారు. కూటమి వచ్చిన ఆరు నెలలల్లోనే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు – డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ముఖ్యంగా గుడివాడలో త్రాగునీటి సమస్యలు, కంకిపాడు రోడ్డు సమస్యను ఎంపీ బాలశౌరీ సహకారంతో పరిష్కరిస్తానన్నారు. మన గుడివాడ అభివృద్ధికి, భావితరాల భవిష్యత్తుకు ప్రజలందరూ చేయవలసింది ఒక్కటే – అందరూ కూటమి పార్టీలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, 30, 22, 21, 25 వార్డుల టిడిపి, జనసేన కమిటీల సభ్యులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి : బొడ్డు నోబుల్



**కలిదిండి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ఈరోజు ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం, భాస్కరరావు పేట గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ విజయీభవ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, డ్రైనేజీ సమస్యను, అలాగే ఇంటి స్థలాలు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయిస్తామని, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ తోనే పేదల సంక్షేమం సాధ్యపడుతుందని, పేదవాడు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ప్రతి గడపను సందర్శించి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కైకలూరు నియోజకవర్గ సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిరాల సంజీవరావు, వెంకటేశ్వరరావు, కురెళ్ళ ఇస్సాకు, భాస్కరావుపేట గ్రామస్థులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మామ 'వెనగండ్ల' గెలుపుకు అల్లుడు పిన్నమనేని ప్రతాప్ కృషి

● నందివాడ మండలం, ఇలపర్రు గ్రామంలో ప్రతాప్ ఇంటింటి ప్రచారం.. కూటమి పార్టీల అభ్యర్థులను బలపర్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ప్రతాప్..



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మంగళవారం గుడివాడ నియోజకవర్గ పరిధిలోని నందివాడ మండలం, ఇలపర్రు గ్రామంలో గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము గెలుపుకు రాము అల్లుడు పిన్నమనేని ప్రతాప్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలు మరియు ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో – 2024 గురించి తెలియజేసారు. ప్రియతమ నేత ఎంపి వల్లభనేని బాలశౌరీ గ్లాసు గుర్తుకి మరియు మన జన నాయకుడు వెనిగండ్ల రాముకి సైకిల్ గుర్తు కి ఓట్లు వేసి గుడివాడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ ప్రతాప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలపర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు సువారి వెంకటరంగారావు, టి. చినబాబు, కోన మోషే, జవ్వాది ప్రేమానందం, కుర్మా సుబ్బారావు, గురివింద పల్లి రంగారావు, కుర్మా నాగరాజు, జువ్వాజి జగదీష్, కంచర్ల అంజి, ముత్యాల ఫ్రాన్సిస్, జువ్వాజి సతీష్, గుండుపల్లి సుబ్బారావు, మంద్రు జోజి, ఆకుల నాగరాజు, ఆకుల గోపాలరావు, కుర్మా వెంకటేష్, కొప్పుల సురేష్, కంచర్ల సాల్మన్ రాజు, జువ్వాది చిన్న, గురివింద పల్లి నవీన్, తోట అంజి, తోట ఆంజనేయులు, మచిలీపట్నం వాణిజ విభాగపు కార్యదర్శి సింగవరపు బాబురావు, కృష్ణాజిల్లా సాధికారిక అధ్యక్షులు సింగవరపు ప్రభాకర్, బుడుమూరి మాధవ వెంకట సత్యనారాయణ, పమిడి లోకేశ్వరరావు, సింగవరపు వెంకటేశ్వరరావు, నాను పాత్రుని పెద్దిరాజులు, నాను పాత్రుని సారధి, నాను పాత్రని తారక రామారావు, బొడ్డుపల్లి మహేష్ బాబు, దానేటి చక్రధర్, బగాతి శ్రీను, మద్యాడి గణేష్, గుడివాడ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు సూరపనేని మహేష్, గుడివాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కూచిపూడి అజిత్ చౌదరి, కార్యకర్తలు జనసేన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికే తమ మద్దతు సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్



**హైదరాబాద్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమికే తమ పార్టీ మద్దతు ఇస్తున్నట్లు సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ ప్రెస్‌మీట్‌లో ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలు తమ ప్రసంగాల్లో హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతమవుతోందని, రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని అవుతుందని చెప్పడం మరో ఉద్యమం చేయడానికేనని కుమార్ చౌదరి యాదవ్ అన్నారు. హైదరాబాద్ తెలంగాణ ప్రజలకు, తెలుగువారికి గుండికాయ లాంటిదని తెలంగాణ రాష్ట్రం విడిపోయినా ఎలాంటి ఉద్యమాలు చేయకుండా, విభేదాలు లేకుండా తెలుగువారే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు అందరం కలిసి హైదరాబాద్‌లో జీవిస్తున్నామని అందుచేత ఇలాంటి ఉద్యమాలను రెచ్చగొట్టి ఓట్లు సంపాదించాలని కేసీఆర్ ఉద్దేశ్యం అని కుమార్ చౌదరి యాదవ్ తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీగారు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వేలు, విశాఖ ఉక్కు, ఎల్ఐసీలను ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరం. ఇలా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేయడం దేశానికి ప్రమాదకరం కాబట్టి ఇండియా కూటమికి తాము పూర్తిగా మద్దతునిస్తూ అందరిని కలుపుకుని ఇంటింటికి ప్రచారం సాగిస్తున్నామన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి -బొర్రా కిరణ్

● ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే ● జి.కొండూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కిరణ్





**మైలవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :**ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మైలవరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ అన్నారు. సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కిరణ్ కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ పార్టీల నాయకు లు, కార్యకర్తలతో కలిసి జి.కొండూరు గ్రామంలోని పినపాక,ఆత్కూరు,హెచ్. ముత్యాలంపాడు, కందులపాడు, చేగిరెడ్డిపాడు,వెలగలేరు, వెల్లటూటూరు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహిం చారు.ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి తమ విలువైన ఓట్లు ను హస్తం గుర్తుపై వేసి గెలిపించా ల్సిందిగా కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను నిలబెట్టుకునేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.వైసీపీ, టీడీపీ కి ఎవరకి ఓటు వేసిన బీజేపీ ఖాతా లోకి ఆ ఓటు వెళ్తుందని తెలిపారు.మోడీ గుప్పెడు మట్టి,చెంబు నీళ్ల తీసుకు వచ్చి మనకు ఇస్తే అలాంటి బీజేపీ కి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డి ఇద్దరినీ నమోద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, పార్టీ అధికారంలోకి వస్తే పనిదినా లనుపెంచడంతో పాటు రోజువారీ కూలీ రూ.400 లకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హామీ ఇచ్చినట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద పేదింటి మహిళ లకి ప్రతి నెల రూ.8,333 ల చొప్పున ఏడాదికి రూ.లక్ష అలాగే రూ.2 లక్షలు మేర రైతు రుణ మాఫీ,పాలన పగ్గాలు చేపట్టిన మొదటి ఏడాదిలోనే కేంద్రం ద్వారా 30 లక్షల ఉద్యోగాలు,రాష్ట్రం ద్వారా 2 లక్షల 50 వేల ఉద్యోగాలు, వృద్ధులు,వితంతువు లకు పింఛన్ రూ.4 వేలు, దివ్యంగులకు రూ.6 వేలు,ఇళ్ళు లేని పేదవారికి ఇళ్ల స్థలాలను ఇచ్చి రూ.5 లక్షలతో ఇళ్ళు కట్టించి ఇస్తుందని బొర్రా కిరణ్ ప్రజలకు వివరించారు.అలాగే వామపక్ష సీపీఎం, సిపిఐ నాయకులు పి వి ఆంజనేయులు, బుద్ది రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార వైసీపీ,ప్రతిపక్ష పార్టీ టీడీపీ రెండు కూడా కేవలం అధికారం కోసం ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్టానికి ద్రోహం చేసిన బీజేపీతో పరోక్షంగా, ప్రత్యక్షంగా పొత్తులు పెట్టుకున్నాయని విమర్శించారు.వైసీపీ, టీడీపీ లకు ఓటు వేస్తే బీజేపీ కి వేసినట్లేనని అన్నారు. ప్రజలందరూ గమనించి విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర భవిష్యత్ కోసం హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మత తత్వ పార్టీ బీజేపీ,వైసీపీ,టీడీపీ లను ఈ ఎన్నికల్లో చిత్తుగ ఓడించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకు లు,కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ ప్రచారంలో సర్పంచ్ గొంది సురేష్, కాంద్రకొండ అప్పారావు,అక్కల ప్రసాద్, దున్నపోతుల శ్రీను, చనమోలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుపడాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయండి



**చేజర్ల,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మండలంలోని నడిగడ్డ అగ్రహారం మముడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మరియు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు బీజేపీ పార్టీ సీనియర్ నేత కర్నాటి ఆంజనేయ రెడ్డి జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ టీడీపీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరి నాయుడు కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన సాగిస్తుందని మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఈ రాష్ట్రంలో వైసిపిని తరిమి కొట్టేందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి విజయకేతనం ఎగుర వేయబోతుందని ఈ రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల ద్వారా మంచి చేయ బోతున్నామని అలాగే యువతకు పెద్దపీట వేయబోతున్నామని తెలిపారు.జరగబోయే ఎన్నికలలో టిడిపి కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలంటే సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆవిధంగా ప్రజలు ఆలోచన చేయాలని మండల ప్రజలను కార్యకర్తలను నాయకుల ను కోరారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

● రాజేంద్రప్రసాద్ ప్రసాద్ విస్తృత ప్రచారం



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రానున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తుందని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో చర్చించి మత్స్యకారుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక డ్రైవర్ కాలనీ 17వ డివిజన్లో జనసేన ,తెలుగుదేశం, బిజెపి,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీ, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను ఆఖండ మెజారిటీతో గెలిపించాలి మల్లాడి రాజేంద్ర ప్రసాద్ కోరారు.మంగళవారం డ్రైవర్స్ కాలనీలో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మల్లాడి మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తుందని,మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ద్వారా ప్రతీ సమస్య తీరుస్తారని ముఖ్యముగా మన మత్స్యకారుల రావలసిన సంపదలో న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బతి ఫణేశ్వరరావు, పుప్పాల గోవిందరావు, గంటసాల గోవిందరాజు, సూర్య ప్రకాష్ ,కనకాల లోవరాజు ,జనసేన, భాజపా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు.అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో టిడిపి నాయకులు ముమ్మరంగా ప్రచారం



**కంకిపాడు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా మండల కేంద్రమైన కంకిపాడు వివిధ గ్రామాల్లో టిడిపి నాయకులు ముమ్మ రంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని కుందేరు గ్రామంలో పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి బోడె ప్రసాద్ తనయుడు బోడే వెంకట్ రామ్ మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి టిడిపి నాయకులు, ప్రజలు నుంచి మంచి స్పందన వస్తుందని బోడే వెంకట్ రామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గ్రామ టిడిపి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు. మండలంలోని ఉప్పులూరు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని మరలా రెండో విడత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ధనయ్య, కె. సుబ్రహ్మణ్యం కొండవీటి శివయ్య తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు ఎమ్మెల్యేగా బోడే ప్రసాదును ఎంపీ గా బాలశౌరిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కంకిపాడు పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఏనుగు జయప్రకాష్, కాకుమాను రమేష్, గద్దం నెహ్రూ, పచ్చిపాల రాజా, కరుణాకర్ ,శివ పార్వతి, చిన్న సుంకర సురేష్, పిచ్చుక రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ - డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్.





**జవహర్ నగర్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. మల్కాజిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, గెలుపు కోసం జవహర్ నగర్ లోని 8 మరియు 23వ డివిజన్ల లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లో అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుకి అండగా టీడీపీ : యార్లగడ్డ



**గన్నవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అన్నదాతకు ఎల్లప్పుడూ టిడిపి నే అండగా ఉంటుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం ఉదయం గన్నవరం మండలంంలోని కొండపావులూరు, గోపవరపుగూడెం తదితర గ్రామాల్లో అదేవిధంగా సాయంత్రం సురంపల్లి ముస్తాబాదు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు యార్లగడ్డకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టో ని ప్రజలకు తెలియచేసారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరిగిందని తదుపరి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పట్టించుకున్న నాధుడేలేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం లో ఉన్నప్పుడు రైతులకు మద్దతు ధర లభించిందని నేడు పంటలు అమ్ముకునే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఆధైర్య పడవద్దని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు. వచ్చే నెల 13న జరుగనున్న ఎన్నికల్లో బందరు పార్లమెంటుకు బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపైనా, గన్నవరం అసెంబ్లీకి తనకు సైకిల్ గుర్తుపైనా ఓట్లు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జస్థి వెంకటేశ్వరావు, పొట్లూరి బసవరావు, జూపల్లి సురేష్, మూడవ లక్ష్మి, చీమలదండు శివరామకృష్ణ, మండవ అన్వేష్, లావు వంశీ కృష్ణ, షేక్ అభ్యులాజ్, బొర్రా సాయిరాం, బడుగు గోపి, తదితరులు పాల్గొన్నారు.......

# జి.కొండూరులో వసంత కు ఘన స్వాగతం పలికిన మహిళలు





**జి.కొండూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు,విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)లకు టీడీపీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది.అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పేదల సంక్షేమం కోసం, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ మహాకూటమికి విజయం చేకూర్చాలని వసంత విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కట్టుబడి పాలెం గ్రామం లోని ఎన్టీఆర్ కాలనీలో మంగళవారం మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా,బీజేపీ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

● జై భీమ్ రావ్ భారత్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పరసా సురేష్ కుమార్



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పశ్చిమ నియోజకవర్గం ప్రజల సమస్యలపై సమగ్ర అవగాహన ఉన్న తనను గెలిపిస్తే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని జై భీమ్ రావ్ భారత్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరసా సురేష్ కుమార్ చెప్పారు. మంగళవారం చిట్టినగర్ లోని తన ఎన్నికలకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండే పశ్చిమ నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయని, అయినా పాలకులు ఆయా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ధన బలంతో ప్రజల ఓట్లు కొని గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తిని ఎన్నుకోవడం సరైనది కాదని ఆయన అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జలీల్ ఖాన్ కూడా బ్యాంకులను మోసం చేసిన సుజనా చౌదరికి మద్దతు ప్రకటించడం సరైనది కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీని కోటు గుర్తుపై ఓటు ముద్ర వేసి గెలిపించాలని సురేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చడమే ఉమ్మడి మేనిఫెస్టో - డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కనిగిరి నియోజకవర్గం పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో మంగళవారం ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా గళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 పై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చడమే టిడిపి, జనసేన, బిజెపి కూటమి విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో అని, మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని, పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టోను రూపొందించారని, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, న్యాయం చేకూరే విధంగా, రైతులను ఆదుకునే విధంగా పథకాలు ప్రకటించడంతోపాటు, మెగా డీఎస్సీ పై తొలి సంతకం అని ప్రకటించడంతో యువత భవిష్యత్తుపై భరోసా కల్పించారన్నారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రజలను మోసం చేయడానికి మాత్రమేనని ప్రజలు గమనించి వైసీపీకి బుద్ధి చెప్పేలా ఆ చట్టాన్ని రద్దుచేసి వారి భూమిపై ప్రజలకే సర్వహక్కులు కల్పించే విధంగా చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని విధాల ఆదుకునే విధంగా మేనిఫెస్టో రూపొందించారని

# ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల మద్దతుగా కుమార్తె ప్రచారం



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ సర్నాల తిరుపతిరావు కూతురు సర్నాల భవాని ఇబ్రహీంపట్నంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.సేవ చేసుకోవటానికే వచ్చాం ఆదరించండి,ఆశీర్వదించండి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతి రావు మరియు ఎంపీ అభ్యర్థి కేశినేని నాని ను గెలిపించవలసిందిగా సర్నాల భవాని కోరారు. ఈ ఎన్నిక ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు యువ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైసీపీ యువకులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి గుర్తు కేటాయింపు





**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి ఎన్నికల గుర్తుగా కేటాయించడం పట్ల శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో గెలిచిన ఎంపీ అభ్యర్థులు ఎవ్వరు ప్రజలకు అందుబాటులో లేరని, సాధారణ వ్యక్తులు కూడా అందలం ఎక్కే విధంగా, అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే సౌమ్యుడు సామాన్యుడు అయినటువంటి వైష్ణవి ప్రసాద్ గెలుపు కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. బ్రహ్మశ్రీ పత్రీజీ స్థాపించిన పిరమిడ్ పార్టీ బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ పిల్లనగ్రోవి గుర్తుపై కులమతాలకు అతీతంగా ప్రతీఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



జి.కొండూరు మండలంలోని పినపాక గ్రామంలో ఎండను సైతం లెక్కచేయక తలపాగా చుట్టి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు

–జి. కొండూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :

# అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గద ర్శకాలపై అవగాహన ఉండాలి - ఆర్ఓ పి.సంపత్ కుమార్



**మైలవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శ కాలు,నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని మైలవరం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు.స్థానిక తహశీల్దార్ రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం మైలవరం నియోజక వర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలు సజావుగా జరిగే లా బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనల ను పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు.అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ర్యాలీలు, బహిరంగ సభలు, వాహనాల ద్వారా ఎల్.ఈ.డి., స్క్రీన్ ల ద్వారా ప్రచారం, తదితర ప్రతీ అంశంలోనూ అనుమతులు తీసుకోవలసి ఉంటుంద న్నారు.అభ్యర్థులు తమకు ఎన్నికల ప్రచారానికి సంబంధించి వాహనాల వినియోగం,సభల నిర్వహణ,ర్యాలీలు, ప్రకటనలు, తదితరాల అన్ని ఈవెంట్ లకు సువిధ యాప్ ద్వారా అనుమతు లు పొందవచ్చన్నారు.అనుమతులకు 48 గంటల ముందుగా సమర్పించవలసి ఉంటుందని,దరఖాస్తు చేసిన 24 గంటల నుంచి 48 గంటలలోగా అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.అనుమతి కోసం దరఖాస్తు చేసిన వివరాలను, క్షేత్రస్థాయిలో వీడియో సర్వేలెన్స్ బృందాలు పరిశీలిస్తాయని,వారి పరిశీల నలో దరఖాస్తు చేసిన దానికి విరుద్ధంగా ఉంటే ఆ విషయాలపై అభ్యర్థిని వివరణ తీసుకుంటారన్నారు.అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల నిమిత్తం ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ప్రారంభించాలని, ఎన్నికల చెల్లింపులన్నీ సదరు అకౌంట్ నుంచే చెల్లించాలన్నారు.చెల్లింపులకు సంబంధించి ఓచర్లు, బిల్లులతో వ్యయాలను ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.ఎన్నికలలో అభ్యర్థులు చేసే ఖర్చులకు సంబంధించి జిల్లా కమిటీ ప్రతీ అంశానికి ధరలు నిర్ణయించిందని వెల్లడించారు. అభ్యర్థు లు తమ ప్రచారంలో ఇతర అభ్యర్థుల ను వ్యక్తిగతంగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయకూడదన్నారు.ఓటర్ల ను నగదు, తదితరాలతో ప్రలోబాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని,ఎక్కడైనా ఓటర్లను ప్రలోభానికి గురిచేస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమంలో ఘర్షణలకు తావులేకుం డా,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రచారం చేసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుం దని తెలియజేశారు.జిల్లాలో ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రారంభించామన్నారు నియోజవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వీటిలో 124 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందని,ఆయా ప్రాంతాల లో కేంద్ర బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు ఆయా కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకులు, వీడియోగ్రఫీ, వెబ్ వెస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తామని జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డా.పి. సంపత్ కుమార్ అన్నారు.ఈ సదస్సులో సహాయ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ రాజేశ్వరరావు,పోటీ చేస్తున్న అభ్యర్థులు,వారి ప్రతినిధులు, ప్రభుతు లు పాల్గొన్నారు.